
16వ పేజీలో...

## స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త:
స్వచ్ఛత అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, ప్రతి పౌరుడు నిరంతరం ఆచరించాల్సిన బాధ్యత అని కలెక్టర్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 26, సెప్టెంబర్ 2025 16 పేజీలు


# మద్యం షాపుల టెండర్లకు నోటిఫికేషన్.. విడుదల

## భారీగా పెరిగిన దరఖాస్తు రుసుము

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా కొత్త మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఎక్సైజ్ శాఖ ప్రకటించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 2,620 రిటైల్ మద్యం దుకాణాలు కేటాయించనున్నారు. ప్రస్తుతం ఉన్న లైసెన్సులు నవంబర్ 30తో ముగియగా, కొత్త లైసెన్సులు డిసెంబర్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. ఈసారి ప్రభుత్వం దరఖాస్తు రుసుమును రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచింది. ఈ రుసుము నాన్‌రిఫండబుల్‌గా నిర్ణయించారు.

2వ పేజీలో...

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 210 మద్యం షాపులు


ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 210 రిటైల్ మద్యం షాపులు, 50 బార్లు, 2 క్లబ్బులు అనుమతులతో కొనసాగుతున్నాయి. ఇందులో ఖమ్మం జిల్లాకు 112 షాపులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 88 షాపులు కేటాయించారు.

ఏజెన్సీ నిబంధనల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో

### డిసెంబర్ 1 నుంచి కొత్త దుకాణాల ప్రారంభం







# భళా.. రక్షకభటు

**గంజాయిపై పోలీసుల డేగ కన్ను..**

- సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన
- జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు
- ఉక్కుపాదం మోపుతున్న జిల్లా బాస్..
- ప్రత్యేక నజర్ పెట్టిన ఎస్పీ రోహిత్ రాజు



2 లో..

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్25 ప్రభాతవార్త: అచ్చం సినిమా స్టైల్ లో పురుగు రాష్ట్రాల నుంచి ప్రభుత్వ నిషేధిత గంజాయి భద్రాద్రి జిల్లాలో అడుగుపెడుతోంది రక్షకభటులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతోంది సరిహద్దుతోపాటు ప్రధాన కూడలిలో సైతం చెక్పోస్టులు ఏర్పాటు చేసి డేగ కన్నుల కాపు కాస్తున్నా కానీ చాప కింద నీరులా గంజాయి రవాణా సాగుతోంది దీనిని ఎలాగైనా అరికట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం


2వ పేజీలో...

# గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్ కల్పించండి

**సత్తుపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**
ఖమ్మం టూ దేవరపల్లి వరకు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా ( ఎన్ఎచ్ఎఐ) గ్రీన్ ఫీల్డ్ హైవే పచ్చటి పొలాల మధ్య 165 కిలోమీటర్ల మేర నిర్మించిన పనులను క్షేత్రస్థాయిలో రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సత్తుపల్లి,వైరా, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ లతో కలిసి గురువారం పరిశీలించారు. ప్రతి ఏట సమృద్ధిగా రెండు పంటలు పండే ఎంతో విలువైనభూములు సైతం ఈ రోడ్డు నిర్మాణానికి అతి తక్కువ

- ప్రతి ఐదు కిలోమీటర్ల ఒక అధికారిని నియమించండి
- రైతుల సమస్యలు పరిష్కరించిన తర్వాతే ఎన్ఓసి జారీ చేయండి
- జిల్లా కలెక్టర్, గ్రీన్ ఫీల్డ్ హైవే పిడికి మంత్రి పొంగులేటిఆదేశాలు

## భళా... రక్షకభట...

### (మొదటి పేజీ తరువాయి..)

ప్రత్యేక నిర్ణయం తీసుకుంది ఇకనుంచి ఎవరైనా గంజాయి సేవిస్తే జైలుకు పంపించడం గంజాయి అమ్ముతూ పట్టుబడితే వారితో పాటు వారి బంధువుల ఆస్తులను కూడా జప్తు చేసి ప్రభుత్వం లాక్కుంటుంది ఈ చర్యల ద్వారా అయినా గంజాయి కి అడ్డుకట్టపడే అవకాశం ఉన్నట్లు జిల్లా ప్రజలు భావిస్తున్నారు.

గంజాయిపై పోలీసుల దేగ కన్ను..

చాప కింద నీరులా పాకుతూ యువతను చెడు మార్గం వైపు నడిపిస్తూ తమ జీవితాలు చిన్న భిన్నం చేసుకోకుండా కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేందుకు.... ఒక రాష్ట్రాల నుండి ఏదో ఒక విధంగా సరిహద్దు దాటుతున్న గంజాయి అనే మహమ్మారిపై ఖాకీలు ఉక్కు పాదం మోపారు... గంజాయిని సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా ప్రత్యేకంగా పావులు కదుపుతున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేక చొరవ తో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. రక్షకభటులు శతవిధాలుగా ప్రయత్నించిన సరిహద్దుల్లో కాపు కాసి కట్టడి చేయాలని చూసిన ఏదో ఒక విధంగా వారి కళ్ళకు కనబడినట్లుగా జిల్లాలోకి గంజాయి దూరిపోతుంది ఇది గ్రహించిన జిల్లా ఎస్పీ ఏ విధంగానైనా జిల్లాలోకి గంజాయిని రానీయకూడదు అనే ఉద్దేశంతో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు ప్రభుత్వం కూడా గంజాయిపై గరంగా ఉండడంతో గంజాయి తాగితే కచ్చితంగా జైలుకు పంపిస్తామని నిరూపిస్తున్నారు ఇటీవల గంజాయి తాగుతూ పట్టుబడిన ఐదుగురిని జైలుకు పంపించిన సంఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది అదేవిధంగా తాజాగా గంజాయి కేసులో ముద్దాయిలు వారు బంధువుల ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్లో భాగంగా జప్తు చేసిన విషయం చర్చనీయాంశంగా మారింది.

భళా.. రక్షకభట..

గంజాయి అమ్మితే ఇక వారి ఆస్తులు ప్రభుత్వానికే అంటూ ప్రభుత్వం చేసి చూపించింది... దీనితో ప్రతిఒక్కరు భళా పోలీస్ అంటున్నారు. ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుల ఆస్తుల జప్తు చేసిన సంఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో ముద్దాయిల, వారి బంధువుల యొక్క ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ లో భాగంగా వారి పేరు మీద ఉన్న ఒక ట్రాక్టర్,ఒక కారు,ఒక ఆటో,4 మోటార్ సైకిల్, 03 గృహాలను చెన్నై కాంపిటేటివ్ అథారిటీ ద్వారా ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకోవడం జరిగింది .వీటి విలువ మొత్తం సుమారు 23,52,116 కలదు. కోర్టు ఉత్తర్వులతో ఈ కేసులో ముద్దాయిలయిన నలుగురికి సంబంధించిన ఆస్తులను, వారి బంధువుల ఆస్తులను జప్తు చేయడం జరిగిందని బుధవారం ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసి సంపాదించిన ముద్దాయిల ఆస్తులను, అట్టి డబ్బుతో వారి బంధువుల పేరు మీద కొనుగోలు చేసిన ఆస్తులను కూడా జప్తు చేయడం జరిగింది.

**ప్రత్యేక నజర్ పెట్టిన ఎస్పీ రోహిత్ రాజు..**

ఇంత దృష్టి సారించిన ఏదో ఒక విధంగా జిల్లాలోకి ప్రవేశిస్తున్న గంజాయిని మట్టు పెట్టేందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేక నజర్ సారిస్తున్నారు ఈ నేపథ్యంలో అని పోలీస్ స్టేషన్లో పరిధిలో ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల పోలీస్ స్టేషన్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది కఠినమైన నిర్ణయాలు తీసుకోవడంతో గంజాయికి అడ్డుకట్టపడే అవకాశం ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు అయితే ఏడు లబయారం పోలీస్ స్టేషన్లో నమోదైన గంజాయి కేసులను నిధులు వారి బంధువుల ఆస్తులను జప్తు చేయడంతో పలువురు గంజాయి వ్యాపారస్తుల గుండెల్లో రైళ్ల పరిగెత్తుతున్నట్లు తెలుస్తోంది. గంజాయి వ్యాపారం చేసే వారిని ఇకనుంచి జైలుకు పంపించడమే కాక వారి యొక్క ఆస్తులను కూడా జప్తు చేసే విధంగా కృషి చేసిన ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

**జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు...**

అక్రమార్గంలో సరిహద్దులు దాటి పోతున్నారు. గంజాయిని కట్టుదిట్టం చేసేందుకు పోలీస్ యంత్రాంగం గట్టి నిఘ ఏర్పాటు చేసింది సరిహద్దులు దాటి జిల్లా మీదుగా ఇతర రాష్ట్రాలకు గంజాయి తరలిపోకుండా ఉండేందుకు పోలీస్ బాస్ నజర్ పెట్టారు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ క్షుణ్ణంగా పరిశీలన చేస్తూ అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు నిర్మానుష్య ప్రాంతాల్లో నలుగురైదుగురు కనబడితే చాలు పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేవడుతున్నారు. గంజాయి రవాణా నియంత్రించేందుకు పోలీసులు చేపడుతున్న చర్యలను చూసి ప్రతి ఒక్కరు బల పోలీస్ అంటూ ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు. ఎస్పీ ఆదేశాలతో అలర్ట్ అవుతున్న అధికారులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించిన వెంటనే పోలీస్ అధికారులు అలర్ట్ అవుతున్నారు జిల్లాలో అల్లర్లు దోపిడి దొంగతనాలు మర్డర్లు సంఘవిద్రోహక చర్యలు ఇలా ఏది జరిగిన వెంటనే ప్రారంభంలోకి దిగి అన్ని కోణాల్లో పరిశీలన చేసి కేసును చేయిస్తున్నారు ఇటీవల కొత్తగూడెం టూ టౌన్ పరిధిలో జరిగిన వివాహేతర సంబంధం నేపథ్యంలో వ్యక్తి ఆత్మహత్య కేసును కేవలం రెండు మూడు రోజుల్లోనే పోలీసులు చేదించడంతో జిల్లా బాస్ ప్రత్యేకంగా అభినందించారు ఇలా ఒకటి కాదు రెండు కాదు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఏ చిన్న క్రైమ్ జరిగిన వెంటనే పోలీసులు టీములుగా ఏర్పడి ఆ కేసును అన్ని కోణాల పరిశీలన జరుపుతూ చేదిస్తున్నారు.

**ఫ్రెండ్లీ పోలీసింగ్...**

సమస్యలతో పోలీస్ స్టేషన్ గుమ్మమెక్కిన ప్రతి ఒక్కరిని ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం దేశంగా అడుగులు వేస్తున్నారు ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు మేము ఉన్నామంటూ ప్రత్యేక భరోసా కల్పిస్తున్నారు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ కళాశాలలో పాఠశాలలు ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ యువత చెడు మార్గాలను ఎంచుకోకుండా సన్మార్గంలో ఉండేందుకు ప్రత్యేక సూచనలు చేస్తున్నారు రక్షక భటులు అంటే డయల్ 100 కు ఫోన్ చేస్తే కచ్చితంగా మీకు సాయం చేసే వాలంటూ ఆత్మీయ భరోసాను కల్పిస్తున్నారు

## మద్యం షాపుల టెండర్లకు నోటిఫికేషన్ విడుదల

### (మొదటి పేజీ తరువాయి..)

**రిజర్వేషన్లు కింది విధంగా కేటాయించబడ్డాయి:**

ఎస్టీలకు : 44 షాపులు
ఎస్సీలకు : 7 షాపులు
గౌడ్స్ సామాజిక వర్గానికి : 6 షాపులు
ఓపెన్ ఫర్ ఆల్ : 31 షాపులు

**రిజర్వేషన్ల కేటాయింపులు**

మొత్తం మద్యం షాపుల్లో 30శాతం రిజర్వేషన్లు కేటాయించారు. వాటిలో గౌడ్స్ సామాజిక వర్గానికి 15శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం రిజర్వ్ చేశారు. కానీ ఏజెన్సీ ప్రాంతాల్లో పిసా చట్టం నిబంధన ప్రకారం అత్యధిక భాగం ఎస్టి కేటగిరికి కేటాయించడం జరిగినది.

**లైసెన్స్ ఫీజు వివరాలు**

1 లక్ష - 5 లక్షల జనాభా ఉన్న పట్టణాలకు : రూ.65 లక్షలు
5 లక్షల - 20 లక్షల జనాభా వరకు : రూ.85 లక్షలు
20 లక్షలకు పైబడిన పట్టణాలకు : రూ.1 కోటి 10 లక్షలు

**లాటరీ పద్ధతిలో కేటాయింపు**

లాటరీ విధానంలో మద్యం దుకాణాల లైసెన్స్‌దారులను ఎంపిక చేయనున్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

**దరఖాస్తుల స్వీకరణ తేదీలు**

సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు.

అక్టోబర్ 23న లాటరీ ద్వారా కొత్త మద్యం షాపుల కేటాయింపును ప్రకటిస్తారు.

డిసెంబర్ 1 నుంచి కొత్త మద్యం షాపులు ప్రారంభమవుతాయి.

ప్రభుత్వానికి అధిక ఆదాయం వచ్చే ప్రధాన వనరుల్లో ఎక్సైజ్ శాఖ ఒకటి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిమిత్తం ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఈసారి కొత్త మద్యం దుకాణాల ఏర్పాటు వేగవంతమైంది.

## వ్యవసాయరంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**బచ్చన్నపేట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :**




రాష్ట్రంలో వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ రైతుసంఘం మండల మహాసభకు హాజరై మాట్లాడారు. వానాకాలం సీజన్లో రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు పూర్తిగా వెనకబడ్డారని అన్నారు. రైతులు ప్రైవేటులో అధికవడ్డీకి అప్పులుచేసి పంటలు సాగు చేయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి సోమయ్య, భూక్యా చందునాయక్, మండల నాయకులు బెల్లంకొండ వెంకటేష్, ఎడబోయిన రవీందర్ రెడ్డి, రావుల రవీందర్ రెడ్డి, పొన్నాల రాజవ్వ, కొత్తపల్లి బాలనర్సయ్య బోడపట్ల బాలరాజు, మిల్లపురం ఎల్లయ్య, ముచ్చన్నపల్లి కుమార్ నడిగొట్టు నర్సింహులు, ఉప్పల గాలయ్య, గుడికందుల కనకయ్య, చొక్కం సులోచన, బాదెంగుల బాలరాములు, గజ్వెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్ కల్పించండి

### (మొదటి పేజీ తరువాయి..)

రేట్లకు ఇవ్వామని, రోడ్డు కిరువైపులా ఉన్న పొలాల్లో పండిన పంట ఇళ్లకు తీసుకెళ్లడానికి రహదారి సౌకర్యాలు లేవని మాకు సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని ఇటీవల ఏనుకూరు, పెనుబల్లి,కల్లూరు, మండలాలకు చెందిన రైతులు రోడ్డెక్కినిరసనలుతెలియజేశారు. గురువారం కల్లూరు పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి కి రైతులు ఈ సమస్య తీసుకెళ్లడంతో మంత్రి పొంగులేటి గ్రీన్ ఫీల్డ్ హైవే ముత్తగూడెం వద్ద ఎక్కి హైవే రోడ్డును ఏం సూర్ వరకు వచ్చి పరిశీలించారు. తిరిగి అక్కడ నుంచి నేరుగా ముత్తగూడెం పెనుబల్లి లింగాల కల్లూరు మీదగా వైరా వరకు హైవే రోడ్డు నిర్మాణ పనులను మంత్రి కలెక్టర్ తో క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. నేషనల్ హైవే ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోయిన రైతులు బాధను ప్రభుత్వం సున్నితంగా పరిగణిస్తుందని వారి భూ హక్కులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. భూములు కోల్పోయిన రైతులను ఇబ్బంది పెట్టకుండా అందుబాటులో ఉన్న స్థలంలో అప్రోచ్ రోడ్డు నిర్మించాలని అధికారులకు మంత్రి సూచించారు. పంట పొలాలు వరద సమయంలో ముంపు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారికి సంబంధించి ప్రతి ఐదు కిలోమీటర్ల కు ఒక అధికారి కి బాధ్యత అప్పగించాలని మంత్రి సూచించారు. భూ సేకరణ చట్టం నిబంధన ప్రకారం ఒక రైతుకు పొలం రెండు లేదా మూడు కుంటల భూమి మాత్రమే మిగిలిపోతే రైతు ఆ భూమి అవసరం లేదు అనుకుంటే దానిని కూడా పరిహారం చెల్లించి సేకరించాలని అధికారులకు మంత్రి సూచించారు. జాతీయ రహదారికి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు రాకుండా పనులు పూర్తి చేయాలని, రైతులు చెబుతున్న సమస్యలు పరిష్కారం చేసిన తర్వాత మాత్రమే జాతీయ రహదారి పనులు పూర్తి చేసినట్లు సర్టిఫికెట్ జారీ చేయాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. మంత్రి వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, నేషనల్ హైవేప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజా చౌదరి, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోటసుజలా రాణి, అధికారులు అనాధికారులు రైతులు పాల్గొన్నారు.

## గ్రేడ్-I మున్సిపల్ కమిషనర్‌గా అక్షితరెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన చిట్ల అక్షితరెడ్డి టీజీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో మున్సిపల్ కమిషనర్‌గా ఎంపికయ్యారు. 562 గ్రూప్-1 సర్వీస్ పోస్టులకు అభ్యర్థుల జాబితాను టీజీపీఎస్సీ బుధవారం అర్ధరాత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. అభ్యర్థులు ఎంపిక చేసుకున్న ప్రాధాన్యతా క్రమం, ప్రధాన పరీక్షల్లో వచ్చిన మార్కుల మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా ఆయా పోస్టులకు ఎంపికైన వారి జాబితాను ప్రకటించింది. నెల్లుట్ల గ్రామానికి చెందిన అక్షితరెడ్డి తల్లిదండ్రులు చిట్ల రాజేందర్ రెడ్డి-ఇందిర వృత్తిరీత్యా ఉపాధ్యాయులు. అక్షితరెడ్డి 1నుండి 10వ తరగతి వరకు ఏకశిలా హైస్కూల్ జనగామలో, ఇంటర్ విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్



ఎమ్మెస్సీ ఫిజిక్స్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సివిల్స్ లక్ష్యంగా ఎక్సెల్ ఐఏఎస్ అకాడమీలో సెంటర్‌హెడ్‌గా పనిచేస్తూ గ్రూప్-1 మల్టీ జోన్-2లో 77వ ర్యాంక్ సాధించి గ్రేడ్-1 మున్సిపల్ కమిషనర్‌గా ఎంపికైంది. ఈసందర్భంగా అక్షితరెడ్డి ఎంపికపట్ల ఏకశిలా స్కూల్ ఉపాధ్యాయులు, నెల్లుట్ల గ్రామవాసులు హర్షం వ్యక్తంచేశారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయకు ఘన నివాళులు

**నర్మెట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :**

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని నర్మెట మండలకేంద్రంలోని చౌరస్తాలో బిజెపి మండలశాఖ అధ్యక్షుడు ధరావతు రాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సేవనే జీవిత కార్యంగా స్వీకరించి ఏకాత్మత మానవతావాద సిద్ధాంతకర్త అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత దీన్ దయాలు అన్నారు. అనంతరం ప్రధాని మోడీ జన్మదినం సేవా పక్షం సందర్భంగా మండలకేంద్రంలోని దుర్గామాత ఆలయ ఆవరణలో చెట్లను నాటారు. కార్యక్రమంలో నాయకులు రాజు, అంజయ్య, నాగేశ్వర్ పాల్గొన్నారు.

# నాలుగు సంవత్సరాల నిరీక్షణ...కష్టపడ్డారు.. విజయం వరించింది..

## ఒకరు డిఎస్పీ, మరొకరు ఎంపిడిఓ....

**మండల చరిత్రలో ఇద్దరికి గ్రూప్ I ఉద్యోగాలు**

*తల్లాడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

ప్రాథమిక విద్య నుంచి ఉన్నత చదువుల వరకు కష్టపడి చదివారు. ఇద్దరూ కూడా యూపిఎస్సి పరీక్ష వ్రాయడం కోసం ఢిల్లీలోని వాజీరామ్‌లో శిక్షణ తీసుకున్నారు. మూడు సార్లు సివిల్ సర్వీస్ లక్ష్యంగా పరీక్ష వ్రాయగా ఫిలిమ్స్‌కు ఎంపికైనా లక్ష్యం నెరవేరలేదు. 2023లో యూపిఎస్సి పరీక్షే తమకు చివరి సారి అంటూ పరీక్ష వ్రాసి ఒకరు డిఎస్పీగా ఎంపిక కాగా, మరొకరు ఎంపిడిఓ ఎంపికయ్యారు. తల్లాడ మండల చరిత్రలో గ్రూప్ 1 కు ముగ్గురు ఎంపిక కాగా ఇద్దరు ఉద్యోగాలు సాధించారు. విచిత్రమేమిటంటే ఇద్దరు కూడా ప్రాథమిక విద్య తల్లాడలోని యూనివర్సల్ పాఠశాలలో చదువుకున్నారు.

**డిఎస్పీగా చింతా రాహుల్..**





గ్రూప్ 1 ఫలితాల్లో చింతా రాహుల్ డిఎస్పిగా ఎంపికయ్యారు. చింతా రాహుల్ తండ్రి దశాబ్ద కాలం పాటు జర్నలిస్టుగా పనిచేసి, ఎస్‌జిటిగా నెల రోజుల క్రితమే పదవీ విరమణ పొందారు. రాహుల్ మొదటి నుంచి చదువుల్లో చురుకుగా రాణించే వారు. సివిల్ సర్వీస్ లక్ష్యంగా కోచింగ్ తీసుకుంటూ మూడు సార్లు ఎంపిక కాకపోయినా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో రాహుల్ కష్టపడి డిఎస్పి ఉద్యోగం సాధించారు. అయితే సివిల్స్ సర్వీస్ అంతిమ లక్ష్యమే అని చెబుతున్నారు.

**ఎంపిడిఓగా గోపిశెట్టి సుశ్మిత....**

తల్లాడకు చెందిన కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు కుమార్తె సుశ్మిత గ్రూప్ 1 ఫలితాల్లో ఎంపిడిఓగా ఎంపికైంది. మొదటి నుంచి చదువులో చురుగ్గా ఉండే సుశ్మితను గమనించిన తండ్రి బీటెక్ పూర్తయ్యాక ఢిల్లీలోని కోచింగ్‌కు పంపించారు. మూడు సార్లు ప్రిలిమ్స్‌కు ఎంపికైనా ఫలితం రాలేదని బాధపడకుండా కుమార్తెను ప్రోత్సహించడంతో ఇటీవల గ్రూప్ 4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్‌గా జేఎన్‌టీయూలో ఉద్యోగం చేస్తున్నారు. 2023లో సుశ్మిత కఠోర శ్రమ చేసి, పరీక్ష వ్రాయగా గ్రూప్ 1 ఫలితాల్లో ఎంపిడిఓగా ఎంపికైనా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిగా రావచ్చని సుశ్మిత తండ్రి గోపిశెట్టి తెలిపారు. 312వ ర్యాంక్ రాగా 464.5 మార్కులు రావడం జరిగిందన్నారు. ఏది ఏమైనా గ్రూప్ 1 ఫలితాల ద్వారా మండలానికి ఇద్దరు వన్నె తీసుకురావడంతో ఎంపికైన రాహుల్, సుశ్మితలకు గురువారం అభినందనలు వెల్లు వెత్తాయి.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వ్యక్తి అరెస్టు టూ టౌన్ సిఐ బాలకృష్ణ.

*ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త*



ఖమ్మం రమణ గుట్టకు చెందిన సంకినేని మహేష్ అను వ్యక్తి తరచుగా గొడవలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడని, అదే క్రమంలో 22.09.25న వికలాంగుల కాలనీ నందు పాత గొడవలను మనసులో పెట్టుకొని ప్రభాకర్ అనే వ్యక్తిని మహేష్ మరియు అతని స్నేహితులు కలిసి దాడి చేసి కొట్టడం జరిగిందని,ఇవే కాకుండా మహేష్ పై ఇప్పటివరకు ఏడు కేసులలో నిందితుడిగా ఉన్నాడని, అతన్ని ఆర్గనైజ్ క్రిమినల్ కింద అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని, అతనిపై రౌడీషీట్ కూడా తెరవబడుతుందని సిఐ బాలకృష్ణ తెలిపారు. అనవసరమైన గొడవలలో తలదూర్చి శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని టూ టౌన్ సిఐ బాలకృష్ణ హెచ్చరించారు.

## పామాయిల్ కర్మాగారాన్ని సందర్శించిన ఎస్పీ

*దమ్మపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని భద్రా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఎస్ సందర్శించారు. ఈ క్రమంలో కర్మాగార పరిసరాలను కలియ తిరిగి పరిశీలించారు. పామాయిల్ గెలల దిగుమతి, క్రషింగ్ విధానం, ఫ్రూట్ నిల్వల గురించి కర్మాగార మేనేజర్ కల్యాణ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ నాగరాజు, దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి, ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.

## కబడ్డీ ఆడి నిరసన తెలిపిన దినసరి కార్మికులు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

గిరిజన వసతి గృహాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ కార్మికుల తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా గురువారం స్థానిక హైస్కూల్లో కబడ్డీ ఆడుతూ నిరసనను వ్యక్తం చేశారు. పిట్టల అర్జున్ జేఏసీ నాయకులు గుబైల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దినసరి కార్మికులు తీసుకుంటున్న వేతనంలో కోత పెట్టి నోటి కాడ బువ్వను లాక్కోవద్దని నిరవధిక దీక్షలు 14 రోజులుగా చేస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు కానీ గిరిజన సంక్షేమ ఆర్థిక శాఖ మంత్రివర్యులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. కలెక్టర్ గెజిట్ ప్రకారమే పాత పద్దతుల్లో వేతనాలు చెల్లించాలని, ప్రమాదకరంగా ఉన్న 64 జీవోను రద్దు చేయాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మురహరి రఘు, బత్తుల శీను, నాగమణి, అరుణ, రత్నమ్మ, కరుణాకర్, రామలక్ష్మి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

*బోనకల్, ప్రభాతవార్త :*



కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినసంఘటన మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో బుధ వారం చోటుచేసుకుంది. ఆల స్యంగా ఈ సంఘటన వెలుగులోకి వచ్చిం ది. మృతిని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపురం గ్రామానికి చెందిన సూర్యదేవర మురళీకృష్ణ (35) మొదట భార్య మృతి చెందటంతో హైదరాబాదుకు చెందిన వైష్ణవి అనే మహిళను రెండో భార్యగా వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక బాబు జన్మించాడు. బాబు పుట్టిన తర్వాత భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భార్య కుమారుడుతో హైదరాబాదులోనే ఉంటుంది. మురళీకృష్ణ నారాయణపురంలో తల్లిదండ్రు వద్ద ఉంటున్నాడు. భార్య రావటం లేదని ఆవేదనతో గత కొంతకాలంగా మురళీకృష్ణ మద్యానికి బానిసగా మారాడు. గత రెండు రోజులుగా భార్యతో మురళీకృష్ణ ఫోన్లో మాట్లాడుతూనే ఉన్నాడు. అయితే భార్య నారాయణపురం రావటానికి నిరాక రించింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన మురళీకృష్ణ తన ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మురళీకృష్ణ మృతి సమాచారాన్ని భార్యకు అందించారు. భార్య తన కుమారుడితో గురువారం నారాయణ పు రం వచ్చింది. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. ఇది ఇలా ఉండగా తన భర్త మృతిపై తన కు అనుమానాలు ఉన్నాయని భార్య వైష్ణవి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.

## హత్య కేసు లో నిందుతునికి జీవిత ఖైదు

*ఖమ్మం లీగల్*

సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, కు కు చెందిన నిందితుడు పర్వతం వెంకన్న (32 )కి హత్య కేసు లో నిందితునికి జీవిత కాలం జైలు శిక్ష విధిస్తూ, ఖమ్మం రెండవ అధనపు జిల్లా న్యాయాధికారి వెంపటి అపర్ణ బుధవారం తీర్పు చెప్పారు. పిర్యాది కథనమేకల దొంగతనం చేయాడానికి వచ్చిన నిందితుడు ఒంటరిగా ఉన్న మేకల యజమాని గొంతు కోసి చంపి పారిపోయినాడని పిర్యాది ది2522022 న ఖమ్మం రూరల్ పోలీసులకు పిర్యాదు చేయగా, వారు నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేయగా, అట్టి కేసు ను విచారించిన న్యాయాధికారి నిందితుడి పై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసి క్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్‌పి. శంకర్ వాదించగా, కోర్ట్ లైజనింగ్ అధికారు శ్రీకాంత్ ,హోంగార్డుఎస్ డి. యూసఫ్ లు సహకరించారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

*చర్ల,సెప్టెంబరు,25 ( ప్రభాతవార్త )*

చర్ల మండలం క్రాంతి పురం గ్రామానికి చెందిన మీడియం మల్లయ్య (35) చేపల పట్టేందుకు చెరువులోకి ప్రమాదవశాత్తు మృతిచెందాడు. క్రాంతిపురం గ్రామానికి చెందిన కుంజం బీమయ్య,సోడి ఐతు, సమక యర్రయ్య రఘు థియేటర్ వెనుక గల మంచినీళ్ల బావి సమీపంలో ఉన్న చెరువుకి చేపలు పట్టేందుకు వెళ్లారు.ఈ క్రమంలో కాలు జారీ మల్లయ్య చెరు వులో పడిపోయారు.అతన్ని బయటకు తీసేందుకు సహచరులు ప్రయత్నించి విఫలం అయ్యారు.విషయం తెలుసు కున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఈతగాళ్ల సహాయంతో గాలింపు చేపట్టినా మృతదేహం లభ్యం కాలేదని తెలిసింది.మృతదేహం కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసారు.

# నేరాలు-దారుణాలు

## పులి నాగేశ్వరరావును పరామర్శించిన సంభాని



*తల్లాడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

మండల పరిధిలో రామచంద్రాపురం గ్రామానికి చెందిన పులి నాగేశ్వరరావును మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ గురువారం పరామర్శించారు. నాగేశ్వరరావు ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకోగా విషయం తెలుసుకున్న సంభాని పలువురు కాంగ్రెస్ నాయకులతో పులి నాగేశ్వరరావు ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంభాని వెంట నాయకులు రఘుపతిరెడ్డి, తోట రామారావు, కొలిపాక వెంకటేశ్వర్లు, రేగళ్ళ రామారావు, సత్తెనపల్లి వెంకటేశ్వర్లు, తూము శ్రీనివాసరావు, పొదిలి వెంకటేశ్వర్లు, పులి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## తల్లాడ పిహెచ్‌సిలో బతకమ్మ సంబరాలు



*తల్లాడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ కె. ప్రత్యూష ఆధ్వర్యంలో బతకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టర్ నీలిమ, డాక్టర్ నిప్పు, డాక్టర్ శ్రీకాంత్, గోపి, సూపర్‌వైజర్లు పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, యూనీస్ లక్ష్మి, సిబ్బంది రామలక్ష్మి, కృష్ణ, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి



*తల్లాడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

తల్లాడ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పొట్టేటి బ్రహ్మారెడ్డి, తల్లాడ మాజీ సర్పంచ్ సంధ్యారాణి కుమారుడు, కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్‌లు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వారిని ఆశీర్వదించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, తుమ్మలపల్లి రమేష్, గోడుగునూరి లక్ష్మీరెడ్డి, మూకర ప్రసాద్, సీతారామిరెడ్డి, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, పాల్గొన్నారు.

## హనుమాయమ్మకు పలువురు నివాళులు..

*తల్లాడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



స్వాతంత్ర్య సమరయోధులు సరికొండ హనుమాయమ్మకు పలువురు నివాళులర్పించారు. గురువారం ఆమె దశదిన కర్మ కావడంతో ఆమె చిత్రపటానికి కాంగ్రెస్, టీఆర్ఎస్, సిపిఎం, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అధికారులారా.. అధికార ప్రజాప్రతినిధులారా..

దుమ్ముగూడెం ప్రభాతవార్త:





అధికారులారా.. అధికార ప్రజాప్రతినిధులారా.. అంటూ దుమ్ముగూడెం అచ్చుతాపురం గ్రామస్తులు ఏకమై అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు పరిస్థితి అంశం పై నిరసన వ్యక్తం చేశారు శాసనసభ్యులు గారు ఇచ్చిన మాట మరిచారా.. మా రోడ్డు నిర్మాణ మరమ్మత్తుల కోసం హామీ ఇచ్చి శంకుస్థాపన చేసి గాలికి వదిలేసారా అని ప్రశ్నించారు అచ్యుతాపురం గ్రామం రోడ్డు విషం పై ఎందుకు అంత చిన్న చూపు చూస్తున్నారు తాళి కట్టిన కాపురానికి నోచుకోలేని విధంగా మా యొక్క గ్రామ నికి వెళ్లే రోడ్డు ఇంత అద్వానంగా మా రొడ్డు పరిస్థితి ఉందని కనీసం మా రోడ్డు పరిస్థితిని చూసి ఆలకించే నాధుడే లేడే అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తపరిచారు శాసన సభ్యులు శంకుస్థాపన చేసి ఏడాదికావస్తున్న రోడ్డు నిర్మాణం చేయడానికి ముహూర్తం దొరకట్లేదా ఎమ్మెల్యే అది నినాందిచారు అట్టి రోడ్డు నిర్మాణం మరమ్మతులు చేయడానికి ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేసిన కనీసం పట్టింపు లేదని అధికారులు మా గ్రామాన్ని చిన్నచూపు చూస్తూ మరిచారా అని ప్రశ్నించారు మా యొక్క గ్రామానికి వెళ్లాలంటే గోతులు శిథిల మైన రోడ్డు పై గ్రామస్తులు ఇబ్బందులు పడుతూ వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందని ఈ ఒక రోడ్డు విషయంపై పట్టింపు లేని అధికార పార్టీ నాయకుకి ప్రతినిధులకి అదేవిధంగా అధికారులకు ఉద్యమ రూపంలో బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హైవే రోడ్డు మీదుగా గోదారి వచ్చిన సందర్భంలో మా గ్రామం మీదుగా వెళ్లే అధికారుల వాహనాలను తీవ్ర స్థాయిలో అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల నిరసన

## - ఎమ్మెల్యే పాయం జోక్యంతో యూరియా సరఫరాకు అధికారుల సంసిద్ధత

## - అధికారుల లిఖితపూర్వక హామీతో శాంతించిన రైతులు

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలో యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో గురువారం ప్రభుత్వం యూరియా లారీని గ్రామానికి పంపించారు. లారీలు ఉన్న కొన్ని యూరియా బస్తాలను మాత్రమే దించి మిగిలిన యూరియా బస్తాలను మణుగూరు పంపించేందుకు సిద్ధపడుతున్న సమయంలో యూరియా అందక తీవ్ర పందులు పడుతున్న రైతులు ఆగ్రహంతో ఏకంగా ఎరువుల లారీని అడ్డుకున్నారు. తమ పంటలు దెబ్బతింటాయని ఆందోళన చెందిన రైతులు, చివరికి తమ నిరసనను ఎరువుల లారీని ఆపి వినూత్నంగా తెలియజేశారు. యూరియా అందే వరకు లారీని కదలనిచ్చేది లేదని లారీ ముందు నిరసన వ్యక్తం చేశారు. సుమారు నాలుగు గంటల పాటు లారీని నిలిపివేశారు. అనంతరం ఎమ్మెల్యే పాయం దృష్టికి చరవాణి ద్వారా గ్రామస్తులు తెలిపారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆయన ప్రాథమిక సహకార సంఘం, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

## రెండు రోజుల్లో యూరియా అందజేస్తాం

### - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు

మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, సొసైటీ సీఈఓ ప్రసాద్ లు సమస్యను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల్లో యూరియా పంపిస్తామని ఆయన తెలపడంతో బూర్గంపహాడ్ ప్రాథమిక సహకార సంఘం సీఈవో ప్రసాద్ రైతుల సమస్యను పరిష్కరించేందుకు గ్రామంలోని సొసైటీ కార్యాలయం వద్దకు వచ్చి రైతులతో మాట్లాడారు. యూరియా కొరత నిజమేనని అంగీకరించి, తక్షణమే యూరియా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. అలాగే ఏ ఒక్కరికీ కొరత లేకుండా చూస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి రైతుకూ యూరియా సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆయన ఇచ్చిన లిఖితపూర్వక హామీతో రైతులు శాంతించారు. అడ్డుకున్న లారీని వదిలిపెట్టి ఆందోళన విరమించారు.

# గ్రీన్ భద్రాద్రి వారి సేవలకు కనిపిస్తున్న వృక్షాలే ప్రత్యక్ష నిదర్శనం

## - స్పెషల్ సబ్ జైల్ సూపరింటెండెంట్ జె. ఉపేందర్

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:



స్థానిక సబ్ జైల్ బయట ప్రాంగణంలో గురువారం గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, స్పెషల్ సబ్ జైల్ సూపరింటెండెంట్ జె. ఉపేందర్ మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ.. గ్రీన్ భద్రాద్రి వారి కార్యక్రమాలు, తాను గత నాలుగు సంవత్సరాలుగా చూస్తున్నానని, నిరంతరం మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి హరిత యజ్ఞం చేస్తున్నారు. గ్రీన్ భద్రాద్రి వారి సేవలు వెలకట్టలేనివని, మున్ముందు భద్రాచలం విచ్చేయు భక్తులకు, పట్టణ ప్రజలకు ఉపయోగకరమైన మరిన్ని కార్యక్రమాలు గ్రీన్ భద్రాద్రి వారు చేపట్టాలని, మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టె లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, తిప్పన సిద్దులు మాస్టార్, పాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, బిర్రు సుధాకర్, రామరాజు, దాసరి శేఖర్, స్పెషల్ సబ్ జైల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ జటాయువు ఆధ్వర్యంలో ఫార్మాసిస్ట్ డే

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:





భద్రాచలం లయన్స్ క్లబ్ ఆఫ్ జటాయువు అధ్యక్షులు నక్క వెంకన్న ఆధ్వర్యంలో గురువారం కామేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా కామేష్‌తో పాటు విజయసాయిరెడ్డి మరికొందరు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అదేవిధంగా గురువారం ప్రపంచ ఫార్మాసిస్ట్ ఈ సందర్భంగా ఫార్మసిస్ట్ దుర్గపు నాగరాజుకి లైన్స్ క్లబ్ ద్వారా సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ ప్రెసిడెంట్ నక్క వెంకన్న, శాంతరావు, కామేష్, విజయభాస్కర్ రెడ్డి, ఆర్ అండ్ బి శ్రీను , బ్యాంకు రెడ్డి, మహేంద్ర, గుప్తా, శ్రీనివాస్ రావు, రమణ , దత్తు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటి లాగే కార్యాలయాన్ని కూడా శుభ్రం చేసుకోవాలి

## -ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు

భద్రాచలం ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకు అందరం బాగస్వాములై మన ఇంటిని ఎలా సుభ్రంగా వుంచు కుంటున్నామో మనం పని చేసే కార్యాలయం పరిసరాలను శుభ్రంగా వుంచుకుంటే ఎటువంటి రోగాలు దరిచేరకుండ ఆరోగ్యంగా ఉంటూ మన విధులు సక్రమంగా నిర్వహించుకునే అవకాశం ఉందని ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు అన్నారు. గురువారం నాడు ఉదయం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి స్వచ్ఛభారత్ మిషన్(గ్రామీణం) దివాస్ స్వచ్ఛ్ ఉత్సవ్ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున వారి ఆదేశాల మేరకు ఐటీడీఏ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో కలిసి ఐటీడీఏ పరిసరాలలోని చిన్నపిల్లల ఆటస్థలం మరియు ఐటీడీఏ కార్యాలయం ముందు పనికి రాని పిచ్చి చెట్లను తొలగించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటిడిఎ కార్యాలయం ఆవరణలో వర్షాకాలంలో చేత్త చెదారం పేరుకు పోయి మరియు పచ్చగడ్డి, పిచ్చి మొక్కలు ఏపుగా పేరిగి పోయి అధిక శాతం దోమలు ప్రబలి చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు దోమలు కుట్టడం వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి



ప్రాణాంతకమైన వ్యాదులు ప్రబలే ఆవకాశం వున్నందున అలాగే రాత్రిపూట విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించడం వలన ఐటీడీఏ నివాస గృహాలలో ఉన్న కుటుంబాలలోని సభ్యులు వీటి బారిన పడకుండా ముందు జాగ్రత్తగా మన పరిసరాలను శుభ్రం చేసుకుంటే ఎటువంటి క్రిమి కీటకాలు దరి చేరవని అందుకు ముఖ్యమైన సందర్భాలలో, సెలవు దినాలలో ప్రతి ఒక్కరు పాల్గొని అనవసరమైన వ్యర్థపదార్థాలను మరియు పనికిరాని కలుపు మొక్కలను తొలగించుకోవాలని ఆయన అన్నారు. ఆనంతరం అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అందరు కలిసి స్వచ్ఛత హి సేవ అనే నినాదంతో పరిసరాలలోని పనికిరాని చేట్లు, కలుపు మొక్కలను, చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఆర్ సి ఓ అరుణకుమారి, ఎస్ ఓ ఉదయ భాస్కర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, టి ఎ శ్రీనివాస్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ మరియు ఐ టి డి ఏ విభాగంలోని వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన సీపీఐ 25వ జాతీయ మహాసభలు

**- జాతీయ కార్యవర్గ సభ్యులుగా మరోసారి కూనంనేని ఎన్నిక**

**- జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సాబీర్‌పాషా తొలిసారి ఎంపిక**

**- హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు**





**కొత్తగూడెం, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**

ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు గురువారంతో ముగిశాయి. ఈ మహాసభకు భద్రాద్రి జిల్లా నుంచి తొమ్మిదిమంది ప్రతినిధులుగా పాల్గొన్నారు. గురువారం జరిగిన జాతీయ సమితి ఎన్నికల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు జాతీయ కార్యవర్గ సభ్యులుగా తిరిగి ఎన్నికయ్యారు. జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకి తొలిసారిగా జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2005 నుంచి 2009 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిశారు. తిరిగి 2023లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్యేగా, రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని కొనసాగుతున్నారు. జాతీయ సమితి సభ్యులుగా తొలిసారిగా ఎన్నికైన సాబీర్ పాషా విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి యువజన నాయకునిగా, కార్మిక ఉద్యమాల్లో తనదైన భూమిక పోషించారు. 1995లో ఏఐఎస్‌ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సవత్సరాలపాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్‌ఎఫ్ ఉమ్మడి ఏపి రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009-2017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శిగా పనిచేసిన ఆయన జిల్లా ఏర్పడిన నాటి నుంచి కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయన జాతీయ సమితిసభ్యులుగా ఎంపికకావడం పట్ల పలువురు హర్యంవ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ... చిన్ననాటి నుండి వామపక్ష భావాజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో సేవాపక్షం 2025

**- జీఎస్టీపై మేధావులు, వర్తక సంఘం ప్రతినిధులతో సదస్సు**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవపక్షం 2025లో భాగంగా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా/ జీఎస్టీపై మేధావులు,వర్తక, వ్యాపారస్తులతో అవగాహన సదస్సు జరిగింది. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు హాజరైనరు ఈ కార్యక్రమం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాల్ నందు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశంలోని ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ గారిని కీర్తించడం జరుగుతుంది అన్నారు ముఖ్యంగా పేదలకు,మధ్యతరగతి,చిన్న తరహా పరిశ్రమలకు,నిత్యావసర వస్తువులకు, చిన్న తరహా, మధ్య తరహా,భారీ పరిశ్రమలకు అనేక విధాలుగా జీఎస్టీని తగ్గించి భారతదేశంలో ఉత్పత్తి అయ్యే వస్తువులను ఈ దేశ ప్రజలు క్రమం తప్పకుండా వినియోగిస్తే భారతదేశం త్వరలోనే ఆర్థికంగా ప్రపంచ దేశాలకు ధీటుగా తయారవుతుందని అప్పుడు ఈ దేశంలో పూర్తిగా పేదరికం పోతుంది అని అన్నారు, భారతీయ జనతా పార్టీ ముఖ్య లక్షణం సబ్కా సాత్,సబ్ వికాస్, సబ్కా విశ్వాస్,అని అన్నారు.ముఖ్యఅతిథి దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ... చిన్న తరహా పరిశ్రమలను మేకిన్ ఇండియా,స్టాండ్ అప్ ఇండియా, వంటి పథకాలతో యువతకు స్టార్ట్ అప్ కంపెనీలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని రాబోయే రోజులలో భారతదేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన దేశం అవుతుంది అని దానికి సాక్ష్యం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న జాతీయ రహదారులు మనందరికీ కనిపిస్తున్నాయి అని అన్నారు, బిళిగి విషయంలో తీసుకున్న నిర్ణయం విప్లవాత్మకమైనదని ఈ నిర్ణయాన్ని దేశ ప్రజలందరూ హర్షిస్తున్నారని ఇది పేదల ప్రభుత్వమని,ఈ దేశ సంపదను అందరికీ అందేలా చూడడం భారత ప్రభుత్వ బాధ్యత అని దాన్ని ప్రధాని నరేంద్ర మోడీ నెరవేరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు జీవీకే మనోహర్రావు, సేవ పక్షం జిల్లా కన్వీనర్ సతీష్ కుమార్, కో కన్వీనర్ గొడుగు శ్రీధర్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, జిల్లా నాయకులు జల్లారప శ్రీనివాస్,ఎమూరి శివ, భద్రాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు,కొత్తగూడెం వర్తక సంఘం అధ్యక్షుడు కోదుమూరి శ్రీను,వివిధ వర్తక వ్యాపార సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- ఐఎన్టియుసి కృషి ఫలితంగా కార్మికులందరికీ లాభాల బోనస్డ్**

**- ఘనంగా పాలాభిషేకం**





**కొత్తగూడెం, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**

ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు,ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు సంస్థ కు ఈ ఆర్థిక సంవత్సరం వచ్చిన లాభాల నుంచి మెరుగైన లాభాల వాటాలను రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం ప్రకటించటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఈ క్రమంలో గురువారం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఏరియా వర్క్ షాప్ వద్ద జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాదులకు ఐ ఎన్ టి యు సి కార్యకర్తలు,కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకాలు నిర్వహించారు. సింగరేణి సంస్థ నందు ఐఎన్టియుసి నాయకుల కృషి ఫలితంగా కార్మికులకు ఆనందం నింపే లాభాల ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ లను కార్మిక వర్గం శాశ్వతంగా గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ నాయకులు, ఆళ్ల మురళి, కోనేరు సత్యనారాయణ(చిన్ని), ఐఎన్టీయూసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలుత కార్మికులకు దసరా శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేయడం జరిగింది.అలాగే కార్మిక కుటుంబాల సహకారంతో కార్మికులు కష్టపడి ప్రొడక్షన్ తేవడం వల్లనే లాభాలు సాధ్యమైనవనీ కార్మిక కుటుంబ సభ్యులకు కూడా అభినందనలు తెలియజేశారు, సింగరేణి కంపెనీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను లాభాలను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రు.2360 కోట్ల లాభాల్లో 34 శాతం ను కార్మికులకు కేటాయించడం జరిగిందన్నారు. సింగరేణి లోని పర్మనెంట్ ఉద్యోగులకు రు.802.4 కోట్లు పంపిణీ చేయనున్నారని వివరించారు. కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేకంగా రు. 5,500 చొప్పున ఇవ్వనున్నారన్నారు.,పెర్మనెంట్, కాంట్రాక్టు కార్మికులకు కలిపి సింగరేణి మొత్తం రు.819 కోట్లు చెల్లించే పనిలో యాజమాన్యం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ, ట్రెజరర్, సెంట్రల్ కమిటీ మెంబర్స్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్, ఫిట్ కార్యదర్శిలు, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, డిఎల్ఆర్ కార్మికులు, ఆల్ అప్రెంటిస్, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**



భారత ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జల శక్తి మంత్రిత్వ శాఖ , మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాలు, సింగరేణి ఛైర్మన్ అండ్‌మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ సూచనల మేరకు సెప్టెంబర్ 17 వ తారీఖు నుండి అక్టోబర్ 02 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం లో బాగముగా గురువారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో సామూహిక శ్రమధాన కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ సంధర్భముగా పలువురు మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తముగా అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో ఈ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమము నిర్వహించుకుంటున్నామని, అందులో భాగముగా గురువారం దేశమంతటా "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" అనే నినాధం తో పరసరాలను పరిశుభ్ర పరచుకోవటానికి శ్రమధాన కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని, ఈ కార్యక్రమములో ప్రతీ ఉద్యోగి స్వచ్ఛందముగా భాగస్వామ్యులై ఆఫీసు, గనుల నందు మరియు మన చుట్టూ ఉన్న పరిశుభ్ర పరచుకోవాలని తెలిపారు. ఈ శ్రమధాన కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మిపతి గౌడ్, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, జిఎం(సర్వే) రాఘవేంద్ర రావు, ఏజిఎం(ఎక్స్ప్లోరేషన్) పంకజ్ కుల్శ్రేత్ర, ఏసిఎంఓ ఎం.ఉషా, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్లు బి.శ్రీనివాస్, ఎం.సునిల్ కుమార్, జి.సురేష్, ప్రసాద్, డివై.పిఎం లు మైత్రేయ బంధు, పి.బొశ్వంత్ అవినాష్, డాక్టర్లు, ఉద్యోగులు, విధ్యార్థినులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామిని దర్శించుకున్న ఎస్సై రవి దంపతులు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :**



మండల పరిధిలోని కాకర్ల గ్రామ సమీపంలోఎత్తైన పాలగుట్టపై కొలువుదీరి ఉన్న రుక్మిణి సమేత సంతాన వేణుగోపాల స్వామి సన్నిధిలో నిత్య ప్రత్యేక పూజలు జరుగుతుంటాయి. మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై వేణుగోపాల స్వామిని దర్శించుకుంటారు. నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకుంటారు. గురువారం జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, సింధు దంపతులు, కూతురు యశస్వి, కుమారుడు నాని సంతాన వేణుగోపాల స్వామిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుమారుడు నాని పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అర్చనలు చేయించారు. అనంతరం కాకర్ల గ్రామంలో దసరా పండుగ సందర్భంగా జరుగుతున్న శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవ పూజా కార్యక్రమాల్లో కూడా ఎస్ఐ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎస్సై దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అల్లడి లింగారావు, వందనపు సత్యనారాయణ, చావా వెంకటరామారావు, మెంతుల కృష్ణ, అన్నపురెడ్డి నాగేంద్రబాబు, చల్లా వెంకటనారాయణ, యువకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**- ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి**



**ములకలపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**

అన్ని గ్రామ పంచాయతీల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి సీజనల్ వ్యాధులు అరికట్టాలని ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర వర్షాల వల్ల గ్రామాల్లో విష జ్వరాలు మలేరియా, టైఫాడ్ ,డెంగ్యూ తదితర వ్యాధులు సంక్రమిస్తున్నాయని ఈ వ్యాధుల మూలాన గ్రామాల్లో ప్రజలు అనేక అవస్థలు పడుతూ ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే వేలాది రూపాయలు ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అన్నారు. అందువలన గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో వైద్యాన్ని ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని అన్నారు. అదేవిదంగా (పిహెచ్సి)లో ఖాళీగా పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

# ఫారెస్ట్ అధికారులు దాష్టికం రాత్రికి రాత్రే పత్తి చేను ధ్వంసం

**- పీకేసిన పత్తి మొక్కలను చూసి లబోదిబో మంటున్న రైతన్నలు**

**- ఎమ్మెల్యే రాకతో రైతు వేదిక ముందు పీకేసిన పత్తి మొక్కలతో నడిరోడ్డుపై బేటాయించిన రైతన్నలు**



**ఆళ్లపల్లి 25 సెప్టెంబర్ ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రాయపాడు గ్రామంలో ఆదివాసి గిరిజనులు ఊకే నాగేశ్వరరావు చంద్రకళ దంపతులు తమకు టేకులపల్లి రేంజ్ మురళి పాడు బీట్ లోఇచ్చిన ఏడు ఎకరాల పట్టా పోడు భూమి సాగులో మూడు ఎకరాల పైబడిన భూమిలో పత్తి చేను వేయగా బుధవారం రాత్రికి రాత్రే ఎకరం పైన పత్తి చేను ఫారెస్ట్ అధికారులు పీకేయడంతో యధావిధిగా గురువారం రోజున రైతు తమ చేను దగ్గరకు పోయి పరిశీలించగా పత్తి చేను పీకేసి ఉండటంతో ఒకసారి గా బిక్కరపోయినా రైతు రాయపాడు గ్రామస్తులుకు తెలియజేయడంతో ఆ గ్రామ ఆదివాసి గిరిజనులు చేను వద్దకు చేరుకొని చేతికి అందించిన పత్తి చేను పీకేయడం ఏమిటని ఇది మాకు పట్టా ఉన్నదని ఆ పట్టా భూములైన మీ సాగు చేసామని సాగు చేసిన పంటను ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేయడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పీకేసిన పత్తి మొక్కలను మండల కేంద్రానికి స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వస్తున్నారని సమాచారంతో గ్రామస్తులు రైతన్నలు పీకిపడేచిన పత్తి మొక్కలను ట్రాక్టర్ సహాయంతో ఆళ్లపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద కుటుంబ సభ్యులు గ్రామస్తులు రైతన్నలు నడిరోడ్డుపై బేటాయించి ఆందోళనతో ఆవేదనలతో చేతికొచ్చిన పత్తి చేను పంటను నాశనం చేయడంపై రైతన్నలు ఉగ్రరూపం దాల్చారు మా పరిస్థితి ఏంటి మా కుటుంబ పరిస్థితులను ఎలా మేము కాపాడుకోవాలి పోషించుకోవాలని రికార్డితే కాని దొక్కాడని మేము కొన్ని లక్షల రూపాయలు అప్పులు చేసి వ్యవసాయం సాగు చేస్తే ఫారెస్ట్ అధికారులు మా పంట చేను నాశనం చేయడంపై వారిపై విమర్శలను వ్యక్తం చేయడం చేశారు.స్థానిక ఎమ్మెల్యే స్పందించి నేను కలెక్టర్ తో మాట్లాడతానని ఎవరు ఆధర్యపడవద్దని నచ్చజెప్పారు అవసరమైతే మీరు కూడా కలెక్టర్ కార్యాలయం వద్దకు రాగలరని వారికి నచ్చజెప్పడంతో వెనదిరిగారు తక్షణమే గ్రామస్తులు రైతన్నలు ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని వాళ్లు ఆవేదన వ్యక్తం చేశారు.

# జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:**



దసరా సంబరాల్లో భాగంగా గురువారం జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా కొత్తగూడెం ఏఈ గొట్టిముక్కల మహేందర్ ఆధ్వర్యంలో బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఏఈ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ ఆడబిడ్డల సాంప్రదాయానికి కొనసాగిస్తూ, పూల పండుగను తరతరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దీని, ,తిని లు కృష్ణ, రంగస్వామి, వెంకటేశ్వర, మాధవి, శ్రీలక్ష్మి, రోహిణి, దీపిక, కనకదుర్గ సిబ్బంది పాల్గొన్నారు.

# యూపీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త:**



కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ డివిజన్ గుడిపాడ యూపీహెచ్‌సీని డీఎంహెచ్‌వో డాక్టర్ జయలక్ష్మి గురువారం సందర్శించారు. సీజనల్ వారిగా సంబంధించిన వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్యులు నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా "ఏక్ గంట ఏక్ దిన్ ఏక్ సాత్" నినాదంతో ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న సిబ్బందితో కలిసి ఆమె స్వచ్ఛతహి కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులు సంభవించమని ప్రధానంగా మురికి కాలువ లేకుండా చేసుకోవాలని అలాగే నీరు నిలిచి ఉండే ప్రాంతాలను గుర్తించి వాటిని పూడ్చి వేసుకోవాలని దోమల పెరగకుండా ప్రజలందరూ పరిసరాలను శుభ్రపరచుకోవాలని సూచించారు. అనంతరం వైజాగ్ శాలలోని వైద్యశాలలో సరిపడ మందులు నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అదే విధంగా రికార్డులు కూడా ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బి హరీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త:** దసరా శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా పాత పాల్వంచలో మైసమ్మ తల్లి దేవాలయంలో 4వ రోజు గురువారం అమ్మవారిని శ్రీ కాత్యాయనీ దేవిగా దర్శనమిచ్చి, ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. దేవాలయం పూజారులు పురాణం సుమన్ శాస్త్రి,పవన్ కుమార్ శాస్త్రి ల ఆధ్వర్యంలో హోమం పూజలు నిర్వహించారు. కేశినేని అశోక్ కుమార్ దంపతులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మసనం శరత్,వంగా రమేష్,కోసూరి కిరణ్ కుమార్, రౌతు మల్లేష్,కరకుల సతీష్ కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి ఆధ్వర్యంలో దీన్ దయాళ్

**- ఉపాధ్యాయ జయంతి వేడుక**

**జూలూరుపాడు ప్రభాతవార్త సెప్టెంబర్ 25 :**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం పండిత్ ఉపాధ్యాయ జయంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చిలుకూరి రమేష్ మాట్లాడుతూ అంత్యోదయ, ఏకాత్మ మానవతావాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, సిరిపురపు ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు భూక్యా రమేష్, నిమ్మటూరి రామారావు, గుగులోతు రాంబాబు, సిరిపురపు గోపాలరావు, వందనపు సుబ్బు, కిరణ్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# కల్తీ వరి విత్తనాలతో... రైతుల్లో ఆందోళన

**- వరుణ్ అగ్రిటెక్ వారి బిపిటి 2782 వరి వంగడాల్లో బెరుకులు**

**- వరి పంట క్షేత్రాల పరిశీలనకు రానున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు**

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త):**

వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వారి వరిరకం బిపిటి 2782 విత్తనాలతో పంట సాగుచేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు.సన్నరకం వరి పంట సాగుతో ప్రభుత్వం నుండి ప్రోత్సాహకంగా బోనస్ వస్తుందనే ఆశతో రైతులు ఇలాంటి రకాన్ని ఎంచుకుంటున్న సంగతి పాఠకులకు విధితమే.అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం(నర్సాపురం)గ్రామానికి చెందిన కొందరు రైతులు.వ్యవసాయ శాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారిణి అనూష కు డీలర్ నుండి కొనుగోలు చేసిన బిపిటి 2782 కల్తీ విత్తనాల విషయంపై గురువారం ఫిర్యాదు చేశారు.నరసాపురం,నామవరం, అబ్బుగూడెం గ్రామాల్లోని సుమారు 25 మంది రైతులు సాగుచేసిన సుమారు 125 ఎకరాల్లో వరి పంటలను ఏఓ అనూష తక్షణమే సందర్శించి.పంటల్లోని బెరుకులను పరిశీలించి నిర్ధారించారు.పంట మొత్తంలో బెరుకుల శాతాన్ని లెక్కించి.పంట నష్ట అంచనాలకై... వ్యవసాయ శాస్త్రవేత్తలను పంపించాలని కోరుతూ...వ్యవసాయ శాఖ జిల్లా ఉన్నతాధికారి బాబురావు కు సమాచారం అందించామని.ఏఓ అనూష తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో అనూష,ఏఈఓ సరిత,సీడ్ డీలర్ సత్యనారాయణ రెడ్డి, రైతులు ఉన్నారు.



# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ: కలెక్టర్ అనుదీప్

**- కలెక్టరేట్‌లో వైభవంగా అట్ల బతుకమ్మ సంబరాలు**

**- మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కలెక్టర్**

**- ఉత్సాహ పరిచిన కలెక్టరేట్ ఉద్యోగులు**

ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్ 25:





తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఐదవ రోజు గురువారం అట్ల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. మహిళా అధికారులు, సిబ్బంది సమిష్టిగా వేసిన బతుకమ్మల చుట్టూ పాటలు, ఆటలతో సందడి చేశారు. ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొని ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి వారిని ఉత్తేజపరిచారు. ముందుగా గౌరమ్మకు పసుపు, కుంకుమ, పూలతో పూజలు చేసి ఆవరణలో బతుకమ్మలను పేర్చారు. అనంతరం ఆటపాటలతో ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు."బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, ఒకతాటిపై అందరినీ కలుపుతుంది. కలిసి పాడుతూ, ఆడుతూ గౌరమ్మను కొలుచుకునే అద్భుతమైన పండుగ ఇది" అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, సివిల్ సప్లయ్ శ్రీలత, బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, తహసీల్దార్లు అరుణ, శ్వేత, సునీల్ రెడ్డి, శ్రీరాం, ఏవో శ్రీనివాసరావు, కేర్ టేకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**- ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి**

**- జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జ్యోతి పిలుపు**

**ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్ 25:** తెలంగాణ ఆవిర్భావానికి విశేష కృషి చేసిన, సామాజిక న్యాయ పోరాట యోధుడు, బీసీ,దళిత మద్దెల పక్షపాతి, ప్రజా నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఈ నెల 27వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద గల బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించబడనని శుక్రవారం ఒక ప్రకటన ద్వారా జిల్లా బీసీ అభివృద్ధి అధికారిని జి.జ్యోతి తెలియజేశారు.. ఈ సందర్భగా జ్యోతి మాట్లాడుతూ "కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి తరతరాలకు దిక్సూచి. ఆయన పోరాటాల వలననే బీసీలకు సామాజిక, రాజకీయ స్థానం లభించింది. అలాంటి మహానాయకుడి జయంతిని అందరం కలిసి గొప్పగా జరుపుకోవాలి" అని పేర్కొన్నారు. ఆమె ప్రజలందరినీ, ముఖ్యంగా యువతను, పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై బాపూజీ జయంతిని విజయవంతం చేయాలని కోరారు. వేడుకల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు, విద్యార్థి యువజన సంఘాలు పాల్గొని నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు.

# పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ సవరణ...

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**- భూ భారతి దరఖాస్తులను పరిష్కరించి అర్హులకు భూ హక్కుల కల్పన**

**- రెవెన్యూ శాఖలోని పలు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్ 25:




పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ సవరణ ప్రతిపాదనలు తయారు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, రెవెన్యూ శాఖలోని పలు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. భూముల మార్కెట్ విలువ సవరణ, నిషేధిత భూముల జాబితా రిజిస్టర్ (22(ఎ)), భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, రేషన్ షాపుల పర్యవేక్షణ, జాతీయ రహదారుల కోసం సేకరించిన భూములను మ్యూటేషన్ చేయడం వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సర్వే నెంబర్ వారీగా అధ్యయనం చేసి భూముల విలువ సవరణ ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. భూముల విలువ సవరణ ప్రతిపాదనలు సహేతుకంగా తయారు చేయాలని, పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ పకడ్బందీగా నిర్ణయించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూముల మ్యూటేషన్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం సేకరించిన భూములను ఆయా శాఖల పేరు మీద మ్యూటేషన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ఉన్న భూముల మ్యూటేషన్ తక్షణం పూర్తి చేయాలని అన్నారు. 22(ఎ) రిజిస్టర్ రూపకల్పనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ భవనాల వివరాలు డోర్ నెంబర్ తో సహా వీటిలో నమోదు చేయాలని అన్నారు. భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులకు భూ హక్కులను కల్పించాలని అన్నారు. మండలంలో ఉన్న రేషన్ షాపులను తహసిల్దార్ క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అన్నారు. రేషన్ షాపులను ప్రభుత్వం ఆథరైజ్ చేసిన డీలర్లు మాత్రమే నడపాలని అన్నారు. అక్టోబర్ చివరి నాటికి జిల్లాలో ఉన్న అన్ని రేషన్ షాపులను తనిఖీ పూర్తి చేసి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, సబ్ రిజిస్ట్రార్ లు, తహసిల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్‌పీ బాలు వర్ధంతి

**- పాల్గొన్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



ఎస్ పి బాలసుబ్రమణ్యం వర్ధంతి సందర్భంగా గురువారం పాల్వంచలో కాసిం మెగా ఈవెంట్స్, భాష శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి పాల్వంచ కళాకారుల ఆధ్వర్యంలో బాలు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ రోడ్‌లో బాలసుబ్రహ్మణ్యం పాటల కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె కాసిం, ఎస్.కె భాషా,పాకాలపాటి రోశయ్య చౌదరి,వేముల కొండలరావు, రసూల్,సిర్ధ ,మోలా,మహబూబ్, వసంత్,మోహన్,రాంబాబు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్, సింధు తపస్వి, ఎస్వీఆర్ కే ఆచార్యులు,వై వెంకటేశ్వర్లు,కాపర్తి వెంకటాచారి, ఎస్కే చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు,సందు ప్రభాకర్ ధర్మసోత్ ఉపేందర్ నాయక్, పాతూరి రామ్మోహన్ రెడ్డి, సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ ఆదర్శలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 25:



చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయనీలు బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు. బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ ఆట, పాటలతో ఆలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమల్ రాజ్ రాజకీయ సన్యాసం తీసుకో

**- కాంగ్రెస్ పార్టీ నాయకుల విమర్శ**

మధిర సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

మధిర నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే నాయకుడు భట్టి విక్రమార్క అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మధిరలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశంలో మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ, పదేళ్ల కాలంలో కనీసం ప్రభుత్వ ఆసుపత్రి కి మరమ్మత్తులు చేయించే చేతకానీ అసమర్ధ నాయకుడు లింగాల కమల్ రాజ్ అని విమర్శించారు. 2009 నుండి 14 వరకు నియోజకవర్గంలో వందలకోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధికి డిప్యూటీ సీఎం కృషి చేశారని, ప్రస్తుతం కూడా వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు స్వీకరించుట్టారని అన్నారు. వంద పడకల ఆసుపత్రి కూడా ఆయన శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీయడం ద్వారా మంజూరు అయిందని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు అన్నింటిని తానే చేయించానని గొప్పలు చెప్పుకుంటున్న కమల్ రాజు నిర్మాణం పూర్తి కాకుండానే వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించాలని ప్రయత్నించిన నీవు ఎంత కమిషన్ తీసుకున్నావో అని విమర్శించారు. పాత హాస్పటల్ కి మరమ్మత్తుల గురించి పట్టించుకోలేదు,పెచ్చులు ఊడిపోయిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. మౌలిక వసతుల కల్పన లేకుండా నిర్మించిన ఆసుపత్రి ని ప్రారంభించి అది తన గొప్పే అని చెప్పుకోవాలని చూసిన కమల్ రాజు మా నాయకుడి పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. మౌలిక వసతుల కల్పన కోసం ఆరు కోట్ల నిధులను విడుదల చేసి పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పనకు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారన్నారు. పనులు పూర్తి అయిన తర్వాత ఆస్పత్రిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తారన్న విషయం తెలిసి తమ ఉనికి కోసం ప్రతిపక్ష పార్టీలు పాకులాడుతున్నాయని విమర్శించారు. కమల్ రాజ్ ప్రతీది రాజకీయం చేసి కొత్త నాటకానికి తెరలేపి ప్రభుత్వాన్ని విమర్శించడం తప్పితే ప్రజలపై ప్రేమతో కాదని అన్నారు. ప్రజల సొమ్ముతోనే హాస్పిటల్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కట్టారని, కెసిఆర్ సొంత డబ్బులతో కట్టినవి కావన్నారు. అది కూడా తెలియని నువ్వు రాజకీయ సన్యాసం తీసుకోవడం ఉత్తమమని సూరంశెట్టి హితవు పలికారు. నాయకులు దుంప వెంకటేశ్వర రెడ్డి చిలువేరు బుచ్చిరామయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కర్నాటి రామారావు,నిడమనూరు వంశీకృష్ణ షేక్ జహంగీర్ కోటా డేవిడ్, జింకల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి

**కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**



కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం కల్లూరు మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసారు. కల్లూరు మున్సిపాలిటీ ప్రాంతంలో మైనారిటీ సంక్షేమ శాఖచే రూ. 75 లక్షలతో నిర్మించిన షాదీఖానా భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కల్లూరు జూనియర్ కళాశాలకు 3.5 కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణపురం అనే కుగ్రామంలో పుట్టిన తాను, ఇదే కళాశాలలో విద్యార్థిగా చదువుకున్నానని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.10వ తరగతి తర్వాత ఇంటర్ లో చదివేందుకు సైకిల్ మీద కళాశాలకు వస్తూ ఇంటర్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. గతంతో పోలిస్తే నేడు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో ఉన్న కుటుంబాలలో 90 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వారై ఉంటారని అన్నారు. తల్లిదండ్రుల తాపత్రయం, కష్టం పిల్లలు అర్థం చేసుకుంటే జీవితంలో రాణించే ఆస్కారం ఉంటుందని అన్నారు. జీవితంలో మనం తల్లిదండ్రులు, టీచర్స్, ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావడమే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడాలని సూచించారు.

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే సొంత ట్రస్ట్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. విద్యా శాఖలో పెను మార్పులు తీసుకుని వస్తున్నామని, సీఎం స్వయంగా విద్యాశాఖ తన వద్ద ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఆర్థిక వ్యవస్థ సహకరించక పోయినా గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, 75 నుంచి 80 కోట్లతో ఏ.టి.సి. సెంటర్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను విద్యాశాఖ క్రింద చేపట్టామని అన్నారు. కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని, డిజిటల్ తరగతులకు



మెటీరియల్ మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రాబోయే కొద్ది రోజులలో శాశ్వత హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థి జీవితంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఇంటర్ లో బాగా చదివితే మంచి ఇంజనీరింగ్, మెడికల్, ఇతర వృత్తి నైపుణ్య కళాశాలలో సీటు లభిస్తుందని , దీని వల్ల విద్యార్థికి మంచి కెరియర్, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుత సమయం చాలా కీలకమైందని దీనిని విద్యార్థులు బాగా ఉపయోగించుకొని బాగా చదువుకోవాలని అన్నారు. హాస్టల్ భవనం ప్రతిపాదనలు, డిజిటల్ తరగతులకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసే దిశగా జిల్లా యంత్రాంగం తరపున చర్యలు తీసుకుంటామని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ... అన్న అంటే నేను ఉన్నా అంటూ అనునిత్యం ప్రజలలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి మంత్రివర్యులు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ భవనం, ఫర్నిచర్ మంజూరు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మనం ఎలా ఎక్కడ పుడుతున్నామో మన చేతిలో ఉండదని, మన భవిష్యత్తు మాత్రం మన చేతుల్లోనే ఉంటుందని అన్నారు. ఈరోజు స్టేజ్ పై ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి నేడు ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని భవిష్యత్తు లో మంచి స్థాయికి చేరుకోవాలని, పిల్లలకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పిస్తామని, లెక్చరర్ల మాట వింటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలను చూసి కష్టపడితే బాగుపడతామని ఆలోచన ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని అన్నారు. ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని, కష్టపడి సాధన దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం కల్లూరు లో రూ. 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంబేద్కర్ లైబ్రరీ భవనం, రీడింగ్ రూం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కల్లూరు మార్కెట్ యార్డ్ లో బతుకమ్మ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ దేవి, కల్లూరు మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలతో కలిసి బతకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే మట్టా దంపతులు

**కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**



కల్లూరు మున్సిపల్ ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన బతకమ్మ సంబరాల్లో ప్రభుత్వ ఉద్యోగులు, వేలాది మంది మహిళలు, స్టూడెంట్స్ తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ బతకమ్మ ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు, సత్తుపల్లి నియోజకవర్గ అన్ని శాఖల ప్రభుత్వ అధికారులకు ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి అందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషం గా వున్నారని, ముఖ్యం గా ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా మహిళలు ఇంట పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమం లో వైరా శాసనసభ్యులు, ఖమ్మం జిల్లా కలెక్టర్, కల్లూరు సబ్ కలెక్టర్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు పట్టణం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శరన్నవరాత్రుల్లో పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :**



మణుగూరు పట్టణంలోని ముత్యాలమ్మనగర్ నందు శ్రీకనకదుర్గ సహిత పెద్దమ్మతల్లి జీవాలయంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు కాత్యాయినీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వచ్చేనెల 2వ తారీఖున ఆలయం సమీపంలోని నేరెల్లచెరువులో హంసవాహనంపై తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని ఉత్సవకమిటీ నిర్వాహకులు తెలిపారు.

# రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తా

- మంత్రి పొంగులేటి

**పెనుబల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**

గ్రీన్ ఫీల్డ్ హైవేకి భూములు ఇచ్చిన రైతులు హైవే నిర్మాణ పనుల వల్ల తమ పొలాల్లోకి వెళ్లే దారులు మూసుకుపోయాయని చిన్న చిన్న బ్రిడ్జిలు కట్టడం ద్వారా పొలం పనులకు ఉపయోగించే యంత్ర పరికరాలు వెళ్లేందుకు రోడ్డు లేక ఇబ్బందికి గురవుతున్నామని రైతులు ఇటీవల నిరసన ధర్నా చేపట్టారు. అధికారుల, ప్రభుత్వానికి తమ సమస్యలను ఎమ్మెల్యే, మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సమస్య పరిష్కరించేందుకు బుధవారం రెవిన్యూ గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి నివాసరెడ్డి కుప్పెనకుంట్లలోని హైవే వద్ద రైతులతో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 99 శాతం అయినా వంద శాతం పనులు అయిపోయిందని పేపర్లో చూపించినది మాత్రం ఏదీ కాదని రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల సమస్యలు పరిష్కారం తర్వాతే కం ప్లేషన్ సర్టిఫికెట్ ఇవ్వా లని లేనిచో అందరూ ఇబ్బంది పడతారని హెచ్చరించారు. గ్రీన్ ఫీల్డ్ అంటేనే పచ్చని పొలాల మధ్య వెళ్లే రహదారి అని అన్నారు. ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన ఇబ్బందులకు పెట్టొద్దని సూచించారు.



రైతు పొలం మధ్యలో వెళ్లిన గ్రీన్ ఫీల్డ్ హైవే కి అటు ఇటు మిగిలిన పొలాలు ముంపుకు గురికాకుండా పొలాలు మెరకలు సరిచేసి సహజ సిద్ధంగా నీరు అందేటట్లు ఏర్పాటు చేయాలని వర్షాకాలంలో ఐదు కిలోమీటర్ల పరిధిలో ఒక అధికారిని నియమించి పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బంది కలగకుండా హైవే అథారిటీ చూసుకోవాలని అన్నారు. రైతన్నలు కోరుకునేది అత్యాశ కాదని మంత్రి పొంగులేటి అభిప్రాయపడ్డారు. పొలాలకు వెళ్లే మామూలు దారి అడుగుతున్నారని ఇబ్బంది పెట్టొద్దని అన్నారు. నిర్మాణ పనుల్లో వైరా సత్తుపల్లి నియోజకవర్గాల్లో అనేక రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని పరమత్తులు చేపట్టాలని హైవే అధికారులను ఆదేశించారు. రోడ్డు ఒక పక్క 10 కుంటల లోపు మిగిలిన భూమిని రైతులు వద్దంటే ప్రభుత్వం పాత ధర చెల్లిస్తుందని తెలిపారు. వర్షాకాలంలో నీటి ప్రవాహానికి ఎదురయ్యే సమస్యలను అధికారులు ముందుగానే గుర్తించి భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వపరంగా హైవే పై అధికారులతో మాట్లాడి రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, వైరా శాసనసభ్యులు రాందాసు నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, పిఆర్ ఎస్ ఈ జీ. వెంకటరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.




## రఘునాథపాలెం మండలంలో జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చటాలి

**ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం మంత్రి క్యాంపు కార్యాలయం నందు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక ఈ సమావేశం మండల కన్వీనర్ దిప్ల నాయక్ అధ్యక్షతన జరిగిన శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సమావేశంలో నాయకులకు,కార్యకర్తలకు దిశా జిల్లా అధ్యక్షులు పువ్వుల దుర్గాప్రసాద్, తుమ్మల యుగంధర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రఘునాథపాలెం మండలంలోని జడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానాల్లో అన్ని మన కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాల్సిందిగా నాయకులకు ఆదేశించారు. గ్రామాల్లో మెజార్టీ స్థానాలను ఏకగ్రీవము చేసుకోవాల్సిందిగా వారు కోరారు, అలాగే గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు వర్గపోర్లు లేకుండా పార్టీకి నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించవలసిందిగా వారు కోరారు. అలాగే మీ ఇన్చార్జులకు ప్రతి విషయాన్ని తెలియపరచవలసిందిగా ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారంలో మనం ముందుండేలా ప్రజల్లో మమేకం అవ్వాలని తెలిపారు.. ప్రతి గ్రామంలో పదిమంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసుకొని ఆ కమిటీ ద్వారా గ్రామంలోని సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా కృషి చేయాలని మరియు ఆ కమిటీ అన్ని సమస్యలను ఆ పరిష్కరించేలాగా కృషి చేయాలని వాళ్ళు తెలిపారు.. పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని జిల్లా అధ్యక్షులు తెలిపారు.. పార్టీ నిర్ణయానికి ఎవరైనా వ్యతిరేకంగా పనిచేస్తే క్రమశిక్షణ కమిటీ ద్వారా కఠినంగా వారిని శిక్షిస్తామని తెలిపారు.. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడ్డ ఎమ్మెల్సీ స్థాయి నాయకుడు నుండి, పెద్దపెద్ద నాయకులను పార్టీ కఠినంగా శిక్షిస్తుందని వారు గంట పదంగా తెలిపారు.. పార్టీని నిర్ణయించిన అభ్యర్థులకు మీరందరూ సహాయ సహకారాలు




అందించాలి తప్ప వ్యతిరేకంగా పనిచేసే వారిని పార్టీ కఠినంగా శిక్షిస్తుంది, అలాగే పార్టీకి కష్టపడి పని చేసే వారిని గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పించడం జరుగుతుంది.. స్థానిక అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేసిన అభివృద్ధి ఫలాలు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రసంగం తో అందరూ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.. ఎక్కువ స్థానాలను ఏకగ్రీవం చేసుకోవాల్సిందిగా వారు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి వర్యులు నూతి సత్యనారాయణ, నగర మేయర్ పూనకొల్లు నీరజా, సాధు రమేష్ రెడ్డి, వ్యవసాయ కమిటీ చైర్మన్ యారగర్ల హనుమంతరావు, మనుకొండ రాధా కిషోర్, తల్లద రమేష్, చోటే బాబా, నాగాండ్ల దీపక్ చౌదరి, బాలగంగాధర్ తిలక్, దీప్లా నాయక్, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, తాత రఘు రామ్ ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 28న మొగిలి ఖీఆనందో బ్రహ్మ

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**



మొగిలి ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ సాయంత్రం 6 గంటలకు స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు " ఆనందోబ్రహ్మ " కడుపుబ్బ నవ్వించే కామెడీ హంగామా నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ చీఫ్ అడ్వైజర్ ప్రముఖ సీనియర్ నటులు రచయిత దర్శకులు నామవరపు కాంతేశ్వరరావు, కార్యక్రమాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది జల్లా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ నవ్వుల కార్యక్రమంలో జబర్దస్త్ బృందం అప్పారావు గడ్డం నవీన్ లేడీ గెటప్ మోహన్ డ్రామా జూనియర్స్ ఫేమ్ గుణకర్ సాయి ల కామెడీ స్కిట్లు, ప్రముఖ మిమిక్రీ కళాకారులు బాబా షరీఫ్ మిమిక్రీ, ప్రముఖ మెజీషియన్ కె.వి చారి మ్యాజిక్ షో, ఈశ్వర్ బహదూర్, జిల్లేపల్లి రమేష్, మిమిక్రీ సుధాకర్ల మూకాభినయం ( మైమ్ ), ప్రత్యేక ప్రదర్శనగా బేబీ సుప్రజా దేవి భరతనాట్యం, సంతోష్ డాన్స్ అకాడమీ వారి సినీ డాన్స్ తదితర ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు మొగిలి ఎంటర్టైన్మెంట్స్ అధినేత ప్రముఖ కమెడియన్ మొగిలి గుణకర్ చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ హాజరవుతున్నారు . ఈ కార్యక్రమం కి శ్రీలత పుసులూరి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. హాస్య ప్రియులు కళాపోషకులు ప్రేక్షక దేవుళ్ళు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## సర్వీస్ నౌ ఏఐ సమ్మిట్‌కు ఎస్‌బిఐటి విద్యార్థులు







**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**

ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ సంస్థ సర్వీస్ నౌ హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయ స్థాయి ఏఐ సమ్మిట్ లో తమ కళాశాలకు చెందిన సి.యస్.ఈ. విద్యార్థినిలు పాల్గొన్నారని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 5 వేల మంది పాల్గొనగా ఖమ్మం జిల్లా నుండి కేవలం తమ కళాశాల విద్యార్థినిలుకు మాత్రమే ఆహ్వానం అందిందని తెలిపారు. గురువారం హైదరాబాద్ హెచ్.ఐ.సి.సి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో తమ కళాశాల విద్యార్థినులు వివిధ యాక్టివిటీస్ లో పాల్గొని సంస్థ ప్రతినిధులతో మమేకమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ , సర్వీస్ నౌ సంస్థ నేషనల్ లీడ్ జి. భాస్కర్, సీనియర్ ప్రోగ్రామ్ స్పెషలిస్ట్ పి. జాహువా, ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ యమ్. రాహుల్, వివిధ దేశాల ప్రతినిధులు, కళాశాల టీ.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 1వ డివిజన్లో పర్యటించి.. ప్రజల సమస్యలు పరిష్కరించిన మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**



ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య గతవారం 1వ డివిజన్ పరిధిలోని వినాయకనగర్ రైల్వే కాలనీ రోడ్ ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా అక్కడి ప్రజలు తమ సమస్యలను కమిషనర్‌కి వివరించారు. ఆ ప్రాంతంలో కొన్ని చోట్ల విద్యుత్ పోల్స్ లేకపోవడం, ఇప్పటికే ఉన్న విద్యుత్ పోల్స్‌కు లైట్లు లేకపోవడం వలన రాత్రి వేళల్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నట్లు స్థానిక ప్రజలు తెలియజేశారు. ఆ సమస్యనుఅదే రోజు ఆ ప్రాంతంలోని ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా మంత్రివర్యులు కూడా కమిషనర్ దృష్టికి తీసుకురావడంతో, కమిషనర్ తక్షణమే స్పందించారు. ప్రజల అవసరాన్ని అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి, ఒకటో డివిజన్ పరిధిలో లైట్లు లేని ప్రదేశాలను వెంటనే గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఆదేశాల ప్రకారం, కేవలం కొన్ని రోజుల్లోనే ఆ ప్రాంతంలోని ప్రధాన రహదారులు, వీధులలో మొత్తం 120 కొత్త ఎలక్ట్రిక్ లైట్లు ఏర్పాటు పూర్తి చేశారు. దీనివల్ల రాత్రి వేళల్లో ఆ ప్రాంతంలో చీకట్లు తొలగి, స్థానికులకు భద్రతతో పాటు సౌకర్యం కలిగింది.

# మాకు న్యాయం చేయండి

**- రోడ్డు ప్రమాదం సమయంలో బంగారం నగలు మాయం చేశారు**

**- విలేకరుల సమావేశంలో బాధితురాలు ఇంటూరి ధనలక్ష్మి**




**ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**

టూ వీలర్ పై వెళ్తున్న నన్ను, బోడేపుడి నరేష్ ను కారుతో ఢీకొట్టి, మాకు తీవ్ర గాయాలైన ఘటనలో కేసు నమోదైనప్పటికీ తిరిగి కేసు క్లోజ్ చేయడం వల్ల మాకు న్యాయం జరగలేదని, ఇంటూరి ధనలక్ష్మీ ఆరోపించారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇంటూరి ధనలక్ష్మీ మాట్లాడుతూ... అక్టోబర్ 14, 2022న వైరా బ్రిడ్జి పై టూ వీలర్ తో వెళ్తున్న మమ్మల్ని వెనకనుంచి కారు ఢీ కొట్టి యాక్సిడెంట్ జరగడం వలన మూడు దంతాలు ఊడిపోయి కాలు ఫ్యాక్చర్ అయి, తలలో రక్తం గడ్డకట్టి స్పృహలో లేని మమ్ములను అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడని, మా బ్యాగులో ఉన్న డబ్బులు, బంగారు వస్తువులు పోయాయని, అంబులెన్స్ డ్రైవర్ పై అనుమానం వ్యక్తం చేశారు. వైద్యం చేయించుకోవడానికి రూ. 5లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు. వైరా పోలీసులు యాక్సిడెంట్ చేసిన కారును గుర్తించలేదని, పట్టించుకోకుండా మాకు అన్యాయం చేశారని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి, న్యాయం చేయాలని వేడుకుంది. యాక్సిడెంట్ చేసిన కారులోని ఓ మహిళ అంబులెన్స్లో హాస్పటల్ వరకు వచ్చిందని, మా బ్యాగులు వస్తువులు అన్నీ కూడా అంబులెన్స్ డ్రైవర్, అంబులెన్స్ లో వచ్చిన మహిళ వద్ద ఉన్నాయని, వాటికి సంబంధించిన సిసి ఫుటేజ్ లో కనిపిస్తున్న కూడా పోలీసులు వారిని గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు లక్షల వరకు ఖర్చు అయిందని బంగారం నగలు పోయి నష్టానికి గురయ్యామని, కేసును దర్యాప్తు చేయాల్సిన పోలీసులు ఆ కేసును నీరు కార్చి క్లోజ్ చేయటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల తనకు అన్యాయం ఎదురైందని, ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగారం నగలు చోరీ చేసిన అంబులెన్స్ డ్రైవర్ పై అదేవిధంగా అంబులెన్స్ లో వచ్చిన మహిళపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగేవరకు ఎంతవరకు అయినా పోరాడుతామని అన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

**- ఆదివాసి జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ**



**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05:**

ఆర్టికల్ 34 ప్రకారం చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి వెంటనే తొలగించాలని ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గురువారం జరిగిన ఆదివాసి సంఘాల జేఏసీ సమావేశంలో జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ హాజరయ్యారు.40 ఏళ్లగా లంబాడాలు ఆదివాసీల రిజర్వేషన్ లను పొందుతూ ఉద్యోగ ఉపాధి,వైద్య, విద్యలో ఆదివాసీల అవకాశాలను పొందుతున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చేంత వరకు లంబాడాలకు ఎటువంటి ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని అయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 28న భద్రాచలంలో నిర్వహించే ఆదివాసీ సభకు భారీ సంఖ్యలో గిరిజనులు హాజరై విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసి జేసీ మండల నాయకులు కొమరం శ్రీను,కొమరం అశోక్,కుంజా కృష్ణ,సోలం అశోక్,మాజీ ఎంపీటీసీ కాయం శేఖర్, తోలెం శ్రీను,ఆదివాసీ ఉద్యోగ,యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ్‌నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- వైద్యులు అజంతా**





**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్(ఆరోగ్యవంతమైన మహిళశక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు వంద పడకల ఆసుపత్రి గైనకాలజిస్ట్ అజంతా కోరారు.మండల కేంద్రం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గైనకాలజిస్ట్ అజంతా హాజరయ్యారు. కార్యక్రమంలో వైద్యులు అజంతా మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం,సమాజం బాగుంటుందనే ఆలోచనతో కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, మహిళలకు,అదేవిదంగా శిశువుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి మధుమేహం,రక్త పోటు, గర్భాశయ క్యాన్సర్,క్షయ , రక్త హీనత వంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలందరూ వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు.వైద్య శిబిరంలో 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.36 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వైద్యులు దుర్గ భవాని,వైద్య సిబ్బంది ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి వివరించారు.కార్యక్రమంలో వైద్యులు మధు,ఆరోగ్య కేంద్ర సిబ్బంది,కమ్యూనిటీ హెల్త్ అధికారి సత్యవతి, ఏఎన్ఎం మధులత, నాగలక్ష్మి,పిహెచ్సి పరిధిలోని ఆశాలు,డేటా ఎంట్రీ ఆపరేటర్ సుమలత, మహిళలు పాల్గొన్నారు.

## లాభాలవాటా పెంచాలి

**- మణుగూరు ఏరియా జీఎం ఆఫీసు వద్ద కాంట్రాక్టు కార్మికుల ధర్నా**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 ః**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల లాభాలవాటా పెంచాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం జీఎం కార్యాలయం వద్ద కాంట్రాక్టు కార్మికులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు జె.సీతారామయ్య మాట్లాడుతూ.. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాలవాటా 15శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికుల శ్రమ దాగిఉందని, గత సంవత్సరం రూ.5000 ప్రకటించి అమలుచేసిన యాజమాన్యం ఈ ఏడాది రూ.500మాత్రమే పెంచి రూ.5,500 ప్రకటించడం కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించకపోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు ఎస్టీ నాసర్‌పాషా, మిడిదొడ్ల నాగేశ్వరరావు, అంగోత్ మంగీలాల్, వెంకటేశ్వర్లు, ప్రదీప్, నివాస్, దయాకర్, ప్రవీణ్, విజయ్, శ్రీకాంత్, సారయ్య, ఇజ్రాయిల్, కరంచంద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు మేలుచేసే ప్రకటనలు హర్షనీయం

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**




**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 ః**

సింగరేణి సంస్థ యాజమాన్యం కార్మికులకు మేలుచేసే ప్రకటనలు విడుదల చేయడం హర్షనీయమని, తొలుత లాభాలవాటా ప్రకటన, ముందస్తు దసరా పండుగ అడ్వాన్సు చెల్లింపు, బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీచేయడం కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపుతుందని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా భూగర్భ, ఉపరితల విభాగాల్లో పనిచేస్తున్న 1258మంది యువ బదిలీ కార్మికులను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి జనరల్ అసిస్టెంట్లుగా పరిగణిస్తూ ఉత్తర్వులు విడుదల చేయడం అందులో మణుగూరు ఏరియా భూగర్భగనికి చెందిన 19మందికి అవకాశం లభించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సమావేశంలో బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, రామాచారి, రాజ్‌కుమార్, ముఖేష్‌కుమార్, సుద్దాల సంపత్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలి

**- మణుగూరు మున్సిపల్ కమిషనర్‌కు రేణుకఅక్షర మహిళా మండలి సభ్యులు వినతి**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25ః** మణుగూరు మున్సిపాలిటీలో జరుగుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరుతూ మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు గురువారం మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో షబాణ, సౌజన్య, కోరి శ్యామల, రేణుక, సుజాత, వసంత, పార్వతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.




## ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్**

**- రైతులకు బోనస్ ఇవ్వండి**

**- ఉపాధి హామీ కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వాలి**

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :**



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని ఎన్నికలప్పుడు అలవి గాని హామీలు ఇచ్చి ఈరోజు ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేక ఈ ప్రభుత్వం చేతులెత్తేసిందని అశ్వాపురం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో 8 లక్షల కోట్లు అప్పు చేసిందని అబద్దాలు చెబుతున్నారని, ఇటీవల పార్లమెంటు సాక్షిగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వంలో పది సంవత్సరాల కాలంలో రెండు లక్షల 80 వేల కోట్ల రూపాయలు మాత్రమే అప్పు చేసిందని కేంద్ర ప్రభుత్వం తెలిపిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లోనే ఒక్క హామీ కూడా అమలు చేయకుండా అన్ని పథకాలలో కోతపెట్టుకుంటూ రెండు లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం రైతుబంధు 15000 ఇవ్వాలన్నారు. అశ్వాపురం మండలంలో ఏ గ్రామంలో కూడా పూర్తిగా రుణమాఫీ కాలేదని,ఆసరా పెన్షన్లు వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగులు 6000 రూపాయలు 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న ఈ హామీ కూడా నెరవేర్చలేదని, అంబేద్కర్ అభయ హస్తం పేరుతోటి షెడ్యూల్ కులాల వారికి 12 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఒక్కరికి కూడా ఇవ్వలేదని,18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2,500 ఇస్తామని చెప్పిన హామీ . అమలు చేయాలన్నారు.,ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాల పేరు మీద ఇప్పటికీ నిండా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అది కూడా ఇవ్వకుండా చెప్పిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని,కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం ఇస్తామని చెప్పి ఈరోజు వరకు కూడా ఎక్కడాఒక తులం బంగారం ఇవ్వలేదని,ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి గద్దెపొర పారలు ఇచ్చారన్నారు. వ్యవసాయం చేసే రైతులకు క్వింటాలు 500 రూపాయలు బోనస్ ఇస్తామని.చివరికి ఆ హామీని సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పి అవి కూడా ఒక వానకాలం మాత్రమే ఇచ్చి వేసంగి పంటకు బోనస్ ఇవ్వకుండా బోగస్ చేసి రైతులను మోసం చేశారన్నారు.ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని,ఆటో కార్మికులకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఈరోజు వరకు అది గతి లేదని, గ్రామపంచాయతీలలో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్లకి మూడు నెలలుగా జీతాలు లేవన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను, ఉపాధి హామీ కూలీలను, ఉద్యోగులను, కార్మికులను ఆసరా పెన్షన్ దారులను అన్ని వర్గాలను ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా గెలిచిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి ఈరోజు రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు చేయకుండా ఉన్న ఈ ప్రభుత్వానికి రేపు స్థానిక సంస్థల ఎన్నికలలో భంగపాటు తప్పదన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ప్రతిపక్షాన్ని తిట్టిపోయటం ఈ పార్టీ నాయకులకు ప్రజాప్రతినిధులకు అలవాటైపోయిందని,అది మంచి పద్ధతి కాదని ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం మీరు ఇస్తానన్న హామీలు ఈరోజు కైనా నెరవేర్చండి అని డిమాండ్ చేశారు.

## శ్రమదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం..

**టేకులపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**

స్వచ్ఛత ఈ సేవ 2025, కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బైరు మల్లేశ్వరి ఆధ్వర్యంలో ఉపాధి హామీ, పంచాయతీ, ఇందిరా క్రాంతి పథకం సిబ్బంది కలిసి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీడీవో మల్లీశ్వరి మాట్లాడుతూ ఈ రోజు అన్ని గ్రామపంచాయతీలలో శ్రమదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యలయములు విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ శ్రమదానం కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గణేష్ గాంధీ, కార్యాలయం పర్యవేక్షకులు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏపీఓ శ్రీనివాస్,



ఈసీ తిరుపతయ్య, కార్యదర్శి ప్రశాంత్ సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, మేట్ లు, వనసేవకులు, వాచర్ లు, పంచాయతీ సిబ్బంది, ఐకెపి సీసీ లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.


## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**గుండాల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ఎలాంటి అపోహలకు లోను కావద్దని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహమును అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను సాకారం చేసుకునే మంచి అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందన్నారు. దశల వారీగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేద



ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును అందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇందిరమ్మ నమూనా గృహమును ప్రారంభించు కోవడం సంతోషించదగ్గ విషయమని, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. నియోజకవర్గానికి 3500 మంజూరు అవ్వగా పేదలకు ఎక్కువగా ఉన్న మన పినపాక నియోజకవర్గానికి 1000 ఇల్లు అదనంగా మంజూరు చేయాలని రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరగా మరో 1000 ఇల్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన కొలతలు మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇంటి నిర్మాణా పనులు పూర్తి చేసుకోవాలని నాణ్యతలో ఎలాంటి లోపాలు ఉండకుండా సంబంధిత అధికారులు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. రైతు వేదికలో ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (పట్వారి) రామయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పట్టాలు కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీచేసిన పాయం

### - లొద్దిగూడెం గ్రామంలో వాటర్ ట్యాంక్ శంకుస్థాపన

### - పేదల రాజ్యమే ఇందిరమ్మ రాజ్యం



**ఆళ్లపల్లి 25 సెప్టెంబర్ ప్రభాతవార్త:** ఇందిరమ్మ పట్టాలు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీలో భాగంగా గురువారం మండల కేంద్రంలో స్థానిక రైతు వేదికలోఎంపీడీఓ శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అర్హులైన పేదలకు 19 మందికి కళ్యాణ చెక్కులు ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడానికి ఇల్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 వ సంవత్సరంలోనే ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం లో ప్రధాని మన్మోహన్ సింగ్ అన్ని వర్గాలకు ఉపయోగపడేలాగా వ్యవసాయ పనిలేని రోజులలో పేదలను ఆదుకునే విధంగా పనుల కోసం వలసలు వెళ్లకుండా నివసిస్తున్న గ్రామంలోనే ఉపాధి దొరికే విధంగా గ్రామ అభివృద్ధి పనులను ప్రోత్సహిస్తూ ఈ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిందని పేదల ఆకలి తీర్చిందని ఈ ప్రవేశపెట్టిన పథకం ఆ రోజుల్లోనే ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమైందని ఒక రోజుకి అధికారులు ఇచ్చిన కొలతలు ప్రకారం పనిచేసిన వారికి 307 రూపాయలు తమ ఖాతాలో జమ అవుతాయని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేదల రాజ్యమని ప్రతి పేదవానికి ఇందిరమ్మ రాజ్యంలో కళ నెరవేరుతుందని అర్హులందరికీ దశలవారీగా ఇంద్రమ్మ ఇల్లు రాజకీయాలకతీతంగా మొదటి దశలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని. ఇండ్లు లేని పేదలకు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇది నిరంతర ప్రక్రియని ఎవరు అధైర్య పడవద్దని గత పాలకులు ఒక గ్రామంలో కూడా ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రతి ఊరిలో ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నారని గతంలో కూడా గ్రామ గ్రామాలలో పరిశీలిస్తే ఇందిరమ్మ ఇండ్లు ఉన్నాయని ఏ గ్రామం వెళ్లి చూసినా అది కళ్ళకు కట్టినట్లు కనపడతాయని వారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పట్టాలు అందుకున్న వారి ముఖాలలో చూస్తే ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని ఏదైనా ప్రజలు ఎన్నుకున్న మనిషి ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని మీరు గమనిస్తే గత పాలకులు పరిపాలనలో వారి సొంత నివాసాల మీద ప్రభుత్వ భవనాల మీద పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో 22,500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్ని కోట్ల రూపాయలను కేటాయించిందని ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం కోసం ఏజెండాగా పాలనగా కొనసాగించాలని ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో ఎక్కడ లంచాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటుందని ఎవరైనా లబ్ధిదారులను లంచాలు అడిగితే తక్షణమే సమాచారం ఇవ్వాలని ప్రభుత్వం పెట్టే ప్రతి రూపాయి నిరుపేదలకు చెందాలని ఆ విధంగానే మేము ప్రయత్నిస్తున్నామని ఇందిరమ్మ రాజ్యంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రతి ఇంటికి 200 యూనిట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తుందని 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఆరోగ్య శ్రీ కార్డుపై 10 లక్షల రూపాయలు పెంపు గురుకుల పాఠశాలలో డైట్ కాస్మెటిక్ చార్జీలు పెంచామని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రైతులకు రుణమాఫీ రైతు భరోసా కింద ఎకరానికి 12 వేల రూపాయలు అందజేస్తున్నామని ఇలాంటివి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని ఇది ఇంద్రమ్మ రాజ్యాంలోనే సాధ్యమని వారన్నారు. ఎవరు అధర్యపడవద్దని గడపగడపకు ప్రభుత్వ పథకం అందుతుందని అన్నారు. అనంతరం రైతు వేదికలో మహిళలు బతుకమ్మలతో బతుకమ్మ ఆటపాటలతో కలిసి ఆనందోత్సవాలతో పాల్గొని అనంతరం నడిమిగూడెం గ్రామపంచాయతీలో లోద్దుగూడెం గ్రామంలో 20 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ శంకుస్థాపన చేయడంతో ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ అనూష వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ వైద్యాధికారి సంఘమిత్ర ఏపీఓ రఘునాథ్ ఆర్ డబ్ల్యూఎస్ డి ఈ పద్మ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ సతీష్ మండల అధ్యక్షులు రామ నరసయ్య మాజీ ఎంపీపీ పెనగట్ల పాపారావు మండల నాయకులు పడిగే సమ్మయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసంశ్రీకాంత్ భరత్ గోగ్గెల కాంత్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సింగరేణిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియా లోని జనరల్ మేనేజర్ కార్యాలయంలలో ముందు గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య, సేవా అధ్యక్షురాలు రమ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్క ృతిక ప్రతీక. రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చిన గత వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఈ బతుకమ్మపాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" పాటల వెనుక ఉండే మర్మం ఇదే. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రామస్వామి, ఎజియం(ఐఇ)గిరిధర్ రావు, డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, డిజియం మధుబాబు, దిలీప్ కుమార్, రాందాస్, రామమూర్తి తదితరుల పాల్గొన్నారు.



## శ్రీ కాత్యాయని దేవిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి

**ఇల్లందు అర్బన్,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**



24 ఏరియాలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు గురువారం శ్రీ దుర్గాదేవి శ్రీ కాత్యాయని దేవీ దేవీ అవతారంలో భక్తులకు దర్శ్నన ఇవ్వగా భక్తులు అమ్మవారి దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఇది ఇలా ఉండగా ఉదయం, సాయంత్రం కుంకుమ పూజ నిర్వహించారు. ఇది ఇలా ఉండగా సాయింత్రం తులసి మొక్కకు అయ్యగారు ఉదయ్ భాస్కర్ భక్తులచే ప్రత్యేక పూజలు చేయించారు.ప్రతి రోజు రోజువారీ కుంకుమ పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన అవతారాల్లో శ్రీ దుర్గాదేవి భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాహకులు, పూజారి తెలిపారు.

# బీసీ నాయకుల్లో ఆశలు...

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :*

స్థానిక సంస్థల ఎన్నికల్లో దమ్మపేట పంచాయితీ బీసీ రిజర్వేషన్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో అధికార కాంగ్రెస్ పార్టీ బిసి నాయకుల్లో ఆశలు మొదలయ్యాయి. 1996 2000 సంవత్సరం వరకు బీసీ వర్గానికి చెందిన స్వర్గీయ పానుగంటి సత్యం సర్పంచ్ గా చివరిసారి పని చేశారు. ఆ తర్వాత ఓసి రిజర్వేషన్ కావడంతో అత్తులూరి వెంకట రామారావు 2001 నుంచి 2006 వరకు సర్పంచ్ గా సేవలందించారు. రిజర్వేషన్ల ప్రక్రియ మారుతుండడంతో ఎస్సీ, ఎస్టీలకు తర్వాత అవకాశం దక్కింది. 25 సంవత్సరాల తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించనున్న నేపథ్యంలో దమ్మపేట సర్పంచ్ పీఠం బీసీలకు దక్కే అవకాశం పుష్కలంగా ఉంది. దీనితో అధికార పార్టీ నాయకులతో పాటు ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 31 గ్రామపంచాయతీలు ఉండగా గతంలో ఎక్కువ స్థానాల్లో టిఆర్ఎస్ నాయకులు సర్పంచులుగా పనిచేశారు. అధికార పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక పంచాయతీల్లో పాగా వెయ్యాలని అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయంగా ఉంది.కాంగ్రెస్ పార్టీకి మండలంలో పాత కొత్త కలయికతో గట్టిపట్టున్న మాట వాస్తవమే అయినా గత అసెంబ్లీ ఎన్నికలలో మిత్రపక్షాల మద్దతు ఉంది. స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగితే అధికార కాంగ్రెస్ పార్టీతో మిత్రపక్షాలు కలిసి పోటీ చేస్తాయా లేదా అన్నది కాలం నిర్ణయించాలి. ఒకవేళ మిత్ర పక్షాలు దూరమైతే కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే బరిలో పోరాడాలి. మరోపక్క ఆంధ్రలో కలిసి పోటీ చేసిన కూటమి ప్రభుత్వం తెలుగుదేశం, బిజెపి, జనసేన ఇక్కడ కూడా అదే ఫార్ములా కొనసాగిస్తే అధికార పార్టీకి గడ్డు కాలమే అనేది కొందరు సీనియర్ నాయకుల ఆలోచన ఉంది. ఏదేమైనా క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్నా బీసీ నాయకులను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని అధికార పార్టీకి ఉంది. సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగట్టి స్థానిక సంస్థలలో పట్టు సాధించాలని ప్రతిపక్షాల ప్రయత్నం. ఏది ఏమైనా అధికార కాంగ్రెస్ పార్టీకి మండలంలో బీసీ నాయకులకు కొదవే లేదనేది వాస్తవం. ఏది ఏమైనా పోయిన రిజర్వేషన్ల ప్రక్రియ దామాషా ప్రకారం బీసీ లకే ఎక్కువ రిజర్వేషన్ అయ్యే అవకాశం ఉందని ఆశవాహులు ఆశిస్తున్నారు.






## కాత్యాయని దేవి రూపంలో అమ్మవారు

*దమ్మపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రం దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్లో అమ్మవారు భక్తులకు కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం కాత్యాయని దేవి రూపంలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు. అమ్మవారిని పలువురు దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. బతుకమ్మల వద్ద మహిళలు ఆడి పాడారు.



## రత్నాకర్ రావుకు చౌదరి వెల్ఫేర్ శుభాకాంక్షలు

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :*

గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో న్యాయవాదిగా పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయ సేవలు అందిస్తూ నేడు ఖమ్మం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా నియమితులైన కండెపనేని రత్నాకర్ రావుకు దమ్మపేట మండల చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ శుభాకాంక్షలు తెలియజేసింది.

## ఆదివాసీల ఆత్మగౌరవ దీక్షకు సంఫీభావం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

జీఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఆరెం ప్రశాంత్ కలెక్టరేట్ వద్ద రామన్నగూడెం ఆదివాసీలు చేస్తున్న ఆత్మగౌరవ దీక్షను గురువారం సందర్శించి సంఫీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామన్నగూడెం ఆదివాసి రైతులు డిమాండ్లను జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరారు. రామన్నగూడెం గ్రామ రెవెన్యూ సర్వే 30, 36, 39 ఆదివాసి పట్టా భూములను అటవిశాఖ రెవిన్యూ శాఖ జాయింట్ సర్వే నిర్వహించే ఆ భూములను ఆదివాసి రైతులకు అప్పగించాలని గతంలో రెండుసార్లు నిర్వహించిన ఎంజాయ్‌మెంట్ సర్వే రిపోర్టును రెవెన్యూ అధికారులు వివరాలు వెల్లడిరచాలన్నారు. ఆదివాసి రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నా ఆటవిశాఖ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలు చేయాలని కోరారు.



## 28న భద్రాచలంలో ఆదివాసీ బహిరంగ సభ

*దమ్మపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

ఈనెల 28న భద్రాచలంలో జరిగే ఆదివాసీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి కొర్సా వెంకటేష్ దొర పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం దమ్మపేటలో బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రతి గూడెం నుంచి ఆదివాసీలు స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని అందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు అనుకూలంగా సుప్రీంకోర్టుకు నివేదిక అందించాలని కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు మా పోరాటం ఆగదని అన్నారు. ఈ బహిరంగ సభకు మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాపురావు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేపీసీ నాయకులు తెల్లం రామారావు దొర, బండారు సూర్యనారాయణ, కుంజా చిన్న బాబు, గడ్డం వెంకటేష్, కుర్సం చిన్న రాజు, బండారు పుల్లారావు, కూరం శీను, మొడియం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## సిసి కెమేరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములు చేయాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

### సిబ్బందికి పలు అంశాలపై సూచనలు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

నేను సైతం కార్యక్రమంలో భాగంగా సిసి కెమేరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పేర్కొన్నారు. గురువారం అశ్వారావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు అంశాలపై సూచనలు చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కోడిపందాలు,పేకాట, బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడి చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని, ప్రజలను భాగస్వాములను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పెండిరగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రేవ్ కేసుల్లో నిందితులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా భాద్యతగా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్ఐలు యయాతి రాజు, అఖిల, దమ్మపెట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.






## శ్రీ లలితదేవి అలంకరణలో అమ్మవారు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

50వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు భక్తులకు శ్రీ లలితదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల నేపథ్యంలో దేవాలయంలో ఉదయం నుండి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు కుంకుమ పూజలు అభిషేకాలు అలంకరణలు వేదమంత్రోక్షారణల మధ్య ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలనుతీసుకువచ్చి వాటి చుట్టూ ఆడి పాడారు. లలిత సహస్ర పారాయణం, విశేష పూజా కార్యక్రమాలు జరిపారు.



# పత్తి రైతులను నిండా ముంచిన వర్షాలు మిర్చి తోటలకు భారీ నష్టం

*కారేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ఫలితంగా పత్తి రైతులను నిండా ముంచాయి సింగరేణి మండలంలో రైతులను కంట కన్నీరు పెట్టిస్తున్నాయి వర్షాల కంటే ముందు వందలాది ఎకరాలను మిర్చి తోట సాగుచేసిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది ఇకపోతే పత్తి చేలు పూత పిందె దశకు వచ్చిన తరుణంలో భారీ వర్షాలు తీవ్ర విఘాతాన్ని మిగిల్చాయి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న తీరు. గత వారం రోజులుగా కురిసిన కుండపోత వర్షానికి రైతులు సాగుచేసిన మెట్టపంటలకు తీ వ్ర నష్టం వాటిల్లింది ఎడతెరిపి లేకుండా నాలుగు గంటలకు పైగా కురుస్తున్న వర్షాలతో భారీగా పత్తి, పెసర మిర్చి, నువ్వు చేలల్లో వర్షం ధాటికి పడిపోయాయి దీనికి తోడు వేసిన పంటలు సైతం వరద తీవ్రతకు కొట్టుకుని పోయాయి. సింగరేణి మండలంలో ఈ వ్యవసాయ సీజన్లో రైతులు మిర్చి సాగు తగ్గించి పత్తి వరి పంటలు సేద్యం చేశారు కొన్ని చేలల్లో వర్షపు నీరు నిలిచి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సింగరేణి మండలంలో పత్తి సాగు చేసిన రైతులకు తీవ్ర



నష్టం వాటిల్లింది. గత ఏడాది మిర్చి పంట సాగుచేసి వేలాదిరూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడులు రాక పెట్టన పెట్టుబడులు రాక ఆర్థికంగా తీవ్ర నష్టాల పాలయ్యారు. కాగా ప్రస్తుత వ్యవసాయ సీజన్లో మండలంలో అనేక ప్రాంతాలలో రైతులు మిర్చి పంట సాగు విస్తీర్ణం తగ్గించి పత్తి మొక్కజోన్న పంటలపై దృష్టి సారించారు. గత కొద్దిరోజులుగా మిర్చి తోటలు వేస్తున్న రైతుల పరిస్థితి దారుణంగా మారింది మండలంలోని పేరుపల్లితోపాటు పలు ప్రాంతాలలో ముందుగాపత్తి సాగుచేసిన రైతులకు పంట ఏపుగా ఎదిగి పూత పిందె వచ్చే దశలో ఈ భారీ వర్షం రైతులను కోలుకోవాలని దెబ్బతీసింది దీనికి తోడు పలువురు రైతులు ముందుగా మిర్చి సాగు చేయాలనే క్రమంలో మిర్చి నారుమళ్లు కూడా వర్షాలకు కుళ్లిపోయి బారీగా నష్టపోయే పరిస్తితి ఏర్పడింది. దీనికి తోడుగా మండలంలోని అనేక చెరువులు కుంటలు పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకుని అలుగులు పడ్డాయి. . వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు వీలైనంత త్వరగా నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు కోరుతున్నారు

# రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వైఫల్యం

**రైతులకు సరిపడా యూరియాను అందించాలి మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ**

*కామేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ సమస్యల ను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. కా మేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన విలేకరుల స మావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తామంటూ అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని



తెలిపారు. ఉత్స వాలు జరిగే ముందు ప్రతి ఆడబిడ్డకు మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ చీరలను అందించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ చీరలను పంపిణీ చేయలేక పోయారని అన్నారు. రైతులకు కనీసం యూరియా సరఫరా చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందించాల్సి న యూరియా ప్రణాళిక ప్రకారం నిల్వ ఉంచుకుంటే సమస్య ఉండేది కాదని అన్నారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో ప్రభు త్వం పూర్తిగా విఫలం చెందినదని పేర్కొన్నారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిఎర్రబోయిన భూలక్ష్మి మ్ర, కల్లేపల్లి రాంబాబు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, మండల నాయకులు బత్తుల పుల్లయ్య, దేవండ్ల కృష్ణయ్య, ఎర్రబోయిన బసవయ్య, దిరిశా ల నవీన్, బత్తుల వెంకన్న, మంద రాజు, ధారావత్ నాగమణి, తిరుపతి స్వామి, గడ్డం నవీన్, రాయల వెంకన్న, కొరివి మోహ న్ రావు, మంత్రాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సారూ కౌలు రైతులకు యూరియా వద్దా..?

**కొణిజర్ల సొసైటీలో పర్మిషన్ రాలేదని నిరాకరణ..!**

**నిరాశతో వెనుదిరిగిన కౌలు రైతులు..**

*.కొణిజర్ల సెప్టెంబర్ 25 ప్రభాత వార్త:*

యూరియా కొరతతో అన్నదాతలు అష్ట కష్టాలు పడుతూ, కట్ట యూరియా కోసం సొసై టీలదగ్గర నిద్ర ఆగారాలు మాని ప్రదక్షిణలు చేస్తున్న రైతుల కష్టాలు వర్ణణాతీతం. కాగా మరోపక్క పర్మిషన్ లేదనే పేరుతో కౌలు రైతులకు యూరియా నిరాకరించడంతో వ్యవసాయ మంత్రి సారూ కౌలు రైతులకు యూరియా వద్దా అని కౌలు రైతులు ప్రశ్నిస్తున్నారు. గురువారం స్థానిక కొణిజర్ల సొసైటీ పరిధిలో గల బస్వాపురం రైతు వేదిక నందు యూరియా పంపిణీ చేస్తున్నారన్న సమాచారంతో రైతులు, కౌలు రైతులు తమ పాస్ పుస్తకాలు తీసుకొని సీరియల్లో నిలబడగా, తీరా



మండల వ్యవసాయ అధికారి బాలాజీ యూరియా పంపిణీ ప్రారంభించి కేవలం పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నవారికి మాత్రమే యూరియా పంపిణీ చేయబడుతుందని చెప్పడంతో, ఇదేంటని కౌలు రైతులు ప్రశ్నించడంతో ఏవో తిరుగు సమాధానంగా చేసేది లేదని పై అధికారులనుండి పర్మిషన్ రాలేదని, ఉన్నతాదికారులతో మాట్లాడి అందరికీ న్యాయం జరిగేలా చొరవ తీసుకుం టానని హామీ ఇవ్వడంతో చేసేది లేక నిరాశతో వెనుదిరిగి, మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభం నుండి అత్యధిక వర్షాలు, వరదలతో పంటలు నష్టాన్ని చవిచూస్తూ అప్పుల కష్టాలతో, కాలం నెట్టుకొస్తూ వ్యవసాయాన్ని ముందుకు నెట్టుకోస్తున్నా కూడా మరో ప్రక్క యూరియా కష్టాలతో అల్లాడుతూ సొసైటీల్లో దొరుగుతున్న ఒకటి అర కట్టతో నెట్టుకొస్తున్నా కూడా, నేడు ఆ కాస్త వ్యవసాయాన్ని ముందు కు నడపకుండా కౌలు రైతులకు యూరియా లేదని నిరాకరించడం, గొంతు నులమడమేనని తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేస్తూ వ్యవసాయ మంత్రి సారు కౌలు రైతులకు యూరియా అసలే వద్దా , ఇలా ఐతే వ్యవసాయం ఎలా ముందుకు నెట్టుకు రావాలని ఆవేదన చెందుతూ, వెంటనే ప్రభుత్వం, అధికారులు పునరాలోచన చేసి కొర్రీలు పెట్టకుండా అందరికీ యూరియా పంపిణీ చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఘనంగా స్వచ్ఛోత్సవ పక్షోత్సవాలు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :*

కొత్తకొత్తూరు గ్రామం నందు గురువారం స్వచ్ఛోత్సవ పక్షోత్సవాలు నిర్వహించారు. గ్రామం లోని అన్ని వీధులు ఊడ్చి శుభ్రం చేశారు. అన్ని ప్రదేశాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ా వల్లాల రాధాకృష్ణ, కార్యదర్శి గుండురవికుమార్, ఠాగూర్‌రామ్‌సింగ్, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.






# కాత్యాయనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చిన అమ్మవారు

*కామేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన కామేపల్లి లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్ర ద్ధలతో సాంప్రదాయబద్ధంగా కొనసాగు తున్నాయి. ఉత్స వాల్లో భాగంగా కాత్యాయ నీ దేవి అలంకారంలో భక్తులకు అమ్మవా రు దర్శనం కామేపల్లి గురు మందిరంలోగురువారం జరిగింది. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహిం చడం జరిగింది.

# పోషకాహారం పై ర్యాలీ, ప్రతిజ్ఞ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి



*కామేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం గోవింద్రాల బంజర తండా 1,2 సెంటర్లలో పోషణమాసం కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. తల్లులకు పోషకాహారం, పరిశుభ్రత ప్రాధాన్యతను గోవింద్రాల సర్కిల్ సూపర్వైజర్ వి. లలితమ్మ వివరించడం జరిగింది. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూపర్వైజర్ లలితమ్మ ఈ సందర్భంగా కోరారు. ఆకుకూరలు తిని ఆరోగ్యంగా ఉం డాలని కోరారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఐసిడిఎస్ సేవలను సద్వినియోగం చే సుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఝాన్సీ, ఉష, లక్ష్మి మ్ర, తల్లులు పాల్గొన్నారు.

# ఇంటూరి భద్రమ్మ విగ్రహం వద్ద నాయకుల నివాళి హాజరైన ఎంపీ వద్దిరాజు, మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యేలు కందాళ, చంద్రావతి

*కూసుమంచి, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త) :*

జిల్లా బీఆర్ఎస్ నాయకులు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు గురువారం ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, బానోతు మంజుల బీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బీ రెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్, కాసాని సైదులు, పడిశాల గోపి, ఉడుగు వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు.

## సీఎం, మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం

రుద్రంపూర్, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ నందు ఐఎన్టియుసి నాయకుల కృషి ఫలితంగా కార్మికులకు ఆనందం నింపే లాభాల ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఫ్లెక్సీలకు కొత్తగూడెం ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ నాయకులు, ఆళ్ల మురళి, కోనేరు సత్యనారాయణ(చిన్ని), ఐఎన్టీయూసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ... ముందుగా కార్మికులకు దసరా శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేయడం జరిగింది, అలాగే కార్మిక కుటుంబాల సహకారంతో కార్మికులు కష్టపడి ప్రొడక్షన్ తేవడం



వల్లనే లాభాలు సాధ్యమైనవనీ కార్మిక కుటుంబ సభ్యులకు కూడా అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ, ట్రెజరర్, సెంట్రల్ కమిటీ మెంబర్స్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్, ఫిట్ కార్యదర్శిలు, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, డిఎల్ఆర్ కార్మికులు, ఆల్ అప్రెంటిస్, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.




## సాయిస్ఫూర్తి కళాశాలలో గెస్ట్ లెక్చరర్ తరగతులు...

సత్తుపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



మండల పరిధిలోని గంగారం స్వయంప్రతిపత్తి కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ తరగతులుఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్,ఇంజనీరింగ్ (ఈఈఈ) రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు కళాశాల ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్(ఈఈఈ)విభాగాధిపతి కోటా. రామకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది.అసిస్టెంట్ ఇంజనీర్ ట్రాన్స్ కో వై.విజయ్ చరణ్ సబ్ స్టేషన్ గురించి కూలంకుషంగా వివరించడం జరిగింది. సబ్ స్టేషన్ యొక్క నిర్మాణం, నిర్వహణ, పరికరాలు, డిస్ట్రిబ్యూషన్, మెయింటెనెన్స్ మొదలగు అనేక అంశాలపై విద్యార్థినీ,విద్యార్థులకు తెలియజేస్తూ సాధారణంగా పవర్ జనరేషన్ స్టేషన్ అంటే విద్యుత్తు (కరెంటు) ఉత్పత్తి అవుతుంది. సబ్ స్టేషన్ అంటే ట్రాన్స్మిషన్ (ప్రసారం) డిస్ట్రిబ్యూషన్ కోసం ఎక్కువ లేదా తక్కువ వోల్టేజ్ గా మార్చబడుతుంది. ఇది సాధారణంగా విద్యుత్ ఉత్పత్తిని కలిగి ఉండదని సబ్ స్టేషన్ లు ఆ గ్రిడ్లోని సమగ్ర లక్షణాలు విద్యుత్తును వివిధ వోల్టేజ్లవద్దసురక్షితంగావిశ్వాసనీయంగా డిస్ట్రిబ్యూషన్ చేయడానికి వీలు కల్పిస్తాయని వివరించారు. విద్యుత్తును వివిధ వోల్టేజ్ లుగా మార్చడం సబ్ స్టేషన్ లు ప్రధాన పాత్రలో ఒకటి, ఇదిఅవసరం కాబట్టి విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ చేయబడుతుంది. స్థానిక పరిసరాల్లో మన ఇల్లు, వ్యాపారాలు భవనాల్లోకి పంపిణీ చేపడుతుందన్నారు. కళాశాలసెక్రటరీ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి గెస్ట్ లెక్చరర్ తరగతుల వల్ల ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్(ఈఈఈ)విద్యార్థులకు ప్రత్యక్షంగా కరెంటు ఉత్పత్తిని చూసిన అనుభూతి విద్యార్థులకు వస్తుందని సబ్జెక్టులపై మంచి అవగాహన రావటమే కాదు చదువుతో పాటు నేర్చుకోవటంపై మరింత ఆసక్తి కలగటమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి,కళాశాల ఈఈఈ విభాగాధిపతి కోట.రామకృష్ణప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హిసేవ

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :



మణుగూరు పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం అధికారులు స్వచ్ఛతా హిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహాశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాదరావు, డీటీ రామారావు, సీనియర్ అసిస్టెంట్ కుంజా నర్సింహారావు, ఆర్ఐ గోపి, ఐకేపీ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### - మణుగూరు ఏరియాలో..

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో స్వచ్ఛభారత్ మిషన్ 2025లో భాగంగా స్వచ్ఛతా హిసేవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మణుగూరు ఏరియా ఏజెంట్ ఆఫీస్, పీకేఓసీ ప్రాంగణంలో అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొని శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా ప్రదేశాల్లో చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, అధికారులు బి.శ్రీనివాసచారి, ఆర్.శ్రీనివాస్, వీరభద్రరావు, వెంకటరామారావు, శివప్రసాద్, నాగరమేష్, సౌరబ్ సుమన్, శ్రీనివాస్, శ్రీనివాసరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐడిఓసిలో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు

కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:



దసరా సంబరాల్లో భాగంగా ఐదవరోజైన అట్ల బతుకమ్మ వేడుకలను గురువారం ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రెవెన్యూ మరియు సివిల్ సప్లై శాఖల ఆధ్వర్యంలో , సమిష్టిగా నిర్వహించగా, కార్యాలయ ఆవరణ బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ వస్త్రధారణలో సాంప్రదాయ పూల బతుకమ్మలను అలంకరించి, భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, బతుకమ్మ చుట్టూ



నృత్యాలు చేశారు. అట్ల బతుకమ్మ ప్రత్యేకతగా వివిధ రకాల పిండివంటలు, అట్లతో అలంకరించి బతుకమ్మను తయారు చేయడం సంప్రదాయంగా కొనసాగుతుందని మహిళలు వివరించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ ఆడబిడ్డల సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పూల పండుగను తరతరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని అన్నారు. ఇలాంటి పండుగలు మహిళల ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలుగా నిలుస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందన, తహసిల్దార్లు గన్యా , భగవాన్ రెడ్డి, స్వర్ణ లతా, స్వాతి బిందు, ఐడిఓసి అధికారులు, ఉద్యోగులు, సహకార సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## గణితం ఉపాధ్యాయునికి జాతీయ అవార్డు

**కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** కల్లూరు మండలం పరిధిలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి మోలాలి నేషనల్ ఎక్సలెన్స్ టీచర్ అవార్డును గురువారం హైదరాబాద్ లో అందుకున్నారు. గణితం ఉపాధ్యాయ రంగంలో విశిష్టత ప్రదర్శించి విద్యార్థుల మేధస్సును మెరుగుపరచడమే కాక వారి భవిష్యత్తును సమగ్రంగా తీర్చిదిద్దుతూ విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి సృజనాత్మక బోధనా పద్ధతులు, విద్యను సమాజానికి దగ్గర చేస్తూ డిజిటల్ తరగతుల్లో శిక్షణ ఇస్తూ విద్యార్థుల ప్రతిభను వెలుగుతీస్తూ, వారి అభివృద్ధికి సలహాలు సూచనలు, శిక్షణలు మండల జిల్లా స్థాయిలో అనేక శిక్షణలో మెళకువలు ఇస్తూ అభివృద్ధికి తోడ్పాటును ఇస్తుండటంతో ఆ ఉపాధ్యాయునికి జాతీయ అవార్డును అందజేశారు. కమల, మనోహర్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటుకల పురుషోత్తం, ఎమ్మెల్సీ మల్కం కొమరయ్య, టాలీవుడ్ నటుడు రఘు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. దీంతో మండల పరిధిలోని పలు ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పేరువంచ గ్రామ ప్రజలు, విద్యార్థులు, మండల ప్రజలు హర్షిస్తూ ఆయనకు ధన్యవాదములు తెలిపారు.



# ఏజెన్సీ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి

### - ఏజెన్సీ లో రోడ్లను మరమ్మత్తు చేయాలి

### - ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :

అశ్వాపురం సిఐటియూ కార్యాలయంలో గురువారం తెలంగాణ ఆదివాసీ గిరిజన సన్ఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కమిటీ మండల కార్యదర్శి పాయం నరసింహారావు మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని,అదేవిదంగా మండంలోని ఆరోగ్య ఉపకేంద్రాలలో ఎంఎల్ హెచ్పి లను నియమించారు కానీ వారు స్థానికంగా ఉండటం లేదని,అలాగే ఉపకేంద్రాలను మండల వైద్యాధికారి వారానికి ఒక్కసారి పర్యావక్షించాలన్నారు.అదేవిదంగా అధిక వర్షాల కారణంగా ఆదివాసీ గ్రామాల రోడ్లు అన్నీ శిథిలమయ్యాయని,రోడ్లను మరమ్మతులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . తెలంగాణ రాష్టంలో లంబాడలను ఎస్ టి జాబితాలో ఆనాటి ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం చేర్చిందని ఏ ప్రామాణ్నిక




తో చేర్చారో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సమాదానం చెప్పాలన్నారు.ఈ ప్రభుత్వం రెండు తెగల మధ్య ఘర్షణ ను రెచ్చగొడుతూ గందరగోళం ను సృష్టి స్తూ ఆదివాసులు వారిసమస్యలను ప్రశ్నించకుండా, ఆలోచించకుండా చేస్తున్నదని ప్రజా ప్రతినిధులను రెచ్చకొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ మే ఈ సమస్యను పరిష్కారం చేయాలని అయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రంలో మోకాళ్ళ రమేష్.కారం భీమయ్య.పాయం విజయ. తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసనసభ్యుడు కందాళ

*నేలకొండపల్లి సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):*

ఇటీవల గువ్వలగూడెం, కోర్లగూడెం గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన గోగినేని పుల్లయ్య, పాలడుగు నర్సయ్య, బచ్చలకూరి



మనోజ్, మీసాల సన్నీ ప్రసాద్ ల మృతి సమాచారం తెలుసుకున్న స్థానిక పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి గురువారం మృతుల గృహాలకు వెళ్లి ఆయా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. అంతకు ముందు మృతుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న కందుల చిన్న అప్పారావు, గుండా వెంకమ్మ ను ఆయన పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితుల గురుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, శాఖమూరి సతీష్, కమదన ప్రవీణ్, కొండకనక ప్రసాద్, కొరాని ప్రసాద్, లింగం యలమంద, చావ వంశీ, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం పాల్గొన్నారు.

## ఏకాత్మత, మానవతావాది పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ

### బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):*

ఏకాత్మత, మానవతావాదిపండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ అని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ వెల్లడించారు.బిజెపి పార్టీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు సేవాపక్షంలో భాగంగా భారతీయ జనత పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాజీ అధ్యక్షులు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జన్మదినోత్సవ వేడుకలు గురువారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటంకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం ఆవరణ నందు వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూపండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ సేవలను ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, జిల్లా నాయకులు మన్నె కృష్ణ రావు, భువనాసి దుర్గారావు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు షేక్. షరీఫుద్దీన్,మండల ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల ప్రధాన కార్యదర్శులు బాజా రామకృష్ణ, మల్లెబోయిన గోవిందరావు, మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, కొండా హర్ష వర్ధన్, పిట్టల సూరిబాబు, కందరబోయి గోపి,నాయకులు గద్దం వెంకటేశ్వర్లు, పుట్టా సత్యనారాయణ, నాగరాజు, వీరు నాయక్, మన్నె రాధాకృష్ణ, ఎలిగేటి నర్సింహారావు, తేజవత్ మల్లికార్జున్, రాపల్లి కొండలు, శ్రీను పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు

*నేలకొండపల్లి సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):*

ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను గురువారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 62 మంది లబ్ధిదారులకు 20 లక్షల 23 వేల ఐదు వందల రూపాయలు చెక్కులను



నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, గుండా బ్రహ్మం, నంబూరి రామారావు, కుక్కల హనుమంతరావు, రాయపూడి నారాయణరావు, కడియాల నరేష్ , మోర మల్లయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కైలాసపు వెంకటేశ్వర్లు, చిట్టెంశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి చొరవతో ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం.!

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25 (ప్రభాత వార్త)*

మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వోల్టేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి, ఇటీవల



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండల పర్యటనకు రాగా.. ఆయనకు మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు మంత్రి ఆదేశాలు ఇవ్వటంతో విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించేందుకు ఎస్సీ కాలనీలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. సమస్యను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నందుకు అందుకు కృషి చేసిన మంత్రి పొంగులేటి కి గ్రామ ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బత్తుల రమేష్ గ్రామ ప్రజలు శ్రీను, వీరన్న, భద్రయ్య, మల్లయ్య, ఉప్పయ్య, పాపయ్య, లాలూ పాల్గొన్నారు.

## పట్టపగలే చోరీకి యత్నం....!

### ఇంటి గోడ దూకేందుకు ప్రయత్నం

### పరుగులు తీసిన గుర్తు తెలియని ఇరువురు వ్యక్తులు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):*

మండల కేంద్రమైన నేలకొండపల్లిలో పట్టపగలే ఇద్దరు యువకులు చోరీకి యత్నించారు. గోడ దూకేందుకు ప్రయత్నించగా స్థానికులు గమనించి పట్టుకునేందుకు ప్రయత్నించారు, కానీ ఆ ఇరువురు కాళ్లకు బుద్ధి చెప్పి పరుగులు తీశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన ఓ ఇంటి లో గురువారం పట్టపగలే చోరీ కి ఇరువురు వ్యక్తులు ప్రయత్నించారు. అది కూడ ప్రధాన సెంటర్ కు కూత వేటు దూరంలోనే జనసంచారమైన ప్రాంతంలో గుర్తు తెలియని + వ్యక్తులు ఇంట్లో కి చొరబడేందుకు గోడ దూకుతున్నారు. ఇది గమనించిన ఇంట్లో ఉన్న వారు అరుపులు, కేకలు వేయటంతో స్థానికులు గమనించి సదరు దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నించారు. కానీ అక్కడ నుంచి పారిపోయారు. పారిపోతుండగా ప్రధాన సెంటర్ లో రాజేశ్వరపురం గ్రామంకు చెందిన ఓ యువకుడు వద్ద అత్యవసరం అని ఫోన్ తీసుకుని మాట్లాడి పారిపోయారు. ఈ విషయంను స్థానిక పోలీసులు పసిగట్టి ఫోన్ ఇచ్చిన యువకుడిని అదుపు లోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. అయితే, పట్టపగలే చోరీకి యత్నించారంటే రెక్కి నిర్వహించి చోరీకి యత్నించారా అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.




## ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అభివృద్ధి అమలు..

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**మంగలితండ గ్రామంలో రూ.3కోట్ల 31 లక్షలతో అభివృద్ధి పనులు మంజూరు**

**కూసుమంచి మండలంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మా,**

**సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

*కూసుమంచి, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త) :*

ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం కూసుమంచి మండలం మంగలితండ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంగలితండ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.30 లక్షల 50 వేల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని, ఈ రోజు అదనంగా మరో 15 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. కోటి 63 లక్షల రూపాయలతో మంగళితండా నుంచి దుబ్బ తండ వరకు బీటి రోడ్డు మంజూరు చేసుకున్నామని, త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మంగళి తండా గ్రామానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిరక్ష ్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. అనంతరం మంత్రి ఈశ్వర మాదారం గ్రామంలో 10 లక్షలతో, తాళ్లగడ్డ తండా గ్రామంలో 10 లక్షలతో, పెరిక సింగారం గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భగత్ వీడు గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఇ యాకోబు, ఇఇ పవార్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రామచంద్ర రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పాతికేళ్ల ఆందోళన, ఆవేదన... తొలగింది





## జూలూరుపాడులో శాశ్వత మార్కెట్ యార్డు ఏర్పాటు

## నిర్మాణానికి రూ 3.30 కోట్లు నిధులు మంజూరు

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి, పట్టుదల

## రైతులు, హమాలీలు, మండల ప్రజలు హర్షం

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పత్తి పంటను సాగు చేయడంలో మండల రైతాంగం ప్రత్యేకతను సంతరించుకుంది. మూడు దశాబ్దాల నాడు గుంటూరు ప్రాంతం నుంచి వలస వచ్చిన కొందరు రైతులు ఇక్కడి రైతాంగానికి పత్తి పంట సాగును పరిచయం చేశారు. అప్పట్లో ఈ ప్రాంతం మెట్ట భూములతో పాటు, పంటలన్నీ వర్షాధారితం. జొన్న, సజ్జ వంటి పంటలు మాత్రమే ప్రధానంగా సాగు జరిగేవి. ఈ తరుణంలోనే పత్తి పంట పరిచయం కావడంతో రైతులు ఆ దిశగా సాగుకు అడుగులు వేశారు. పత్తి విత్తనాలు కూడా అప్పట్లో నాన్ హైబ్రిడ్ మాత్రమే మార్కెట్లో ఉండేవి. ఈ వంగడపు విత్తనాల వలన పత్తి పంటకు చీడపీడల వ్యాప్తి అధికంగా ఉండడంతో పెట్టుబడులు ఎక్కువ అయ్యేవి. వాతావరణం అనుకూలించక, సరైన ధర లభించక, దిగుబడులు తగ్గి పత్తి రైతులు అప్పుల పాలయ్యే వారు. ఇంతే కాక అప్పట్లో గుంటూరు మార్కెట్ కి పంటను తీసుకెళ్లి అమ్ముకోవాల్సి వచ్చేది. ఆ తర్వాత హైబ్రిడ్ పత్తి విత్తనాలు మార్కెట్ లోకి వచ్చాయి. మరోవైపు వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా, బోరుబావుల వసతి అందుబాటులోకి వచ్చింది. దీంతో పత్తి విస్తీర్ణంతో పాటు దిగుబడులు కూడా పెరుగుతూ వచ్చాయి. పత్తి కొనుగోళ్లలో జూలూరుపాడు మండల కేంద్రం చిన్న గుంటూరుగా పేరులోకి వచ్చింది. ఇప్పటికీ మండలంలో ప్రధాన పంటగా దాదాపు 30వేల ఎకరాల విస్తీర్ణంలో రైతులు పత్తిని సాగు చేస్తున్నారు. కానీ ఆనాటి నుంచి ప్రభుత్వం తాత్కాలిక మార్కెట్ యార్డులోనే పత్తి కొనుగోళ్లు చేస్తోంది.

### 2003లో ఏనుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు

రైతులు పండించిన పంటలను మద్దతు ధరకు అమ్ముకునేందుకు అప్పటి ప్రభుత్వం 2003లో ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేస్తూ, జూలూరుపాడు మండలాన్ని ఏన్కూరు పరిధిలోకి చేర్చింది. అప్పటి వరకు కొత్తగూడెం వ్యవసాయం మార్కెట్ కమిటీలో ఈ ప్రాంతం ఉండేది. అయితే జూలూరుపాడు మండలంలో అత్యధిక విస్తీర్ణంలో పత్తి పంటను రైతులు సాగు చేస్తుండటంతో పంటను అమ్ముకునేందుకు రైతులకు పెద్ద సమస్యగా మారింది. దీంతో రైతు సంఘాలు, రైతులు స్థానికంగా పత్తి కొనుగోళ్లు జరపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఏనుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్యవేక్షణలో తాత్కాలిక ఉప మార్కెట్ యార్డును ఏర్పాటు చేసి కొనుగోళ్లు ప్రారంభించారు. రెండు దశాబ్దాలుగా తాత్కాలిక యార్డ్ లో కొనుగోళ్లు జరుగుతున్నా ప్రభుత్వ గుర్తింపు లేకుండా పోయింది. ఆనాటి నుంచి ప్రత్యేకంగా జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ని ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నా పాలకులు పట్టించుకోలేదు. ఎన్నికల వేళ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రత్యేక మార్కెట్ కమిటీ ఏర్పాటుకు కృషి చేస్తామని ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు.

### ఉమ్మడి జిల్లాలోనే పత్తి కొనుగోళ్లలో జూలూరుపాడు మార్కెట్ అగ్రస్థానం

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు సరిహద్దు ఆంధ్ర రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి కూడా రైతులు ఇక్కడి మార్కెట్కు పత్తిని తీసుకొచ్చి అమ్ముకుంటారు. దసరా పండుగ నుంచి ఉప మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోళ్లు ప్రతి ఏటా ప్రారంభమై మార్చి నెల వరకు జరుగుతాయి. జూలూరుపాడు మార్కెట్ నుంచి మహబూబాబాద్, వరంగల్, కరీంనగర్, అదిలాబాద్ ప్రాంతాల్లోని జిన్నింగ్ మిల్లులతోపాటు మహారాష్ట్ర, గుజరాత్ వంటి ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపారులు పత్తిని ఎగుమతి చేస్తుంటారు. ఏన్కూరు మార్కెట్లో 10మంది, జూలూరుపాడు ఉప మార్కెట్ పరిధిలో 19 మంది వ్యాపారులు లైసెన్స్ పొంది ఉన్నారు. వీరితోపాటు ఏనుకూరు మార్కెట్లో 88 మంది హమాలీలు పనిచేస్తుండగా జూలూరుపాడు మార్కెట్లో 114 మంది హమాలీలు పనిచేస్తున్నారు.

### జూలూరుపాడు తాత్కాలిక మార్కెట్లో 4 లక్షల క్వింటాళ్ల పత్తి కొనుగోలు

గత ఏడాది జూలూరుపాడు ఉప మార్కెట్లో సుమారు 4లక్షల క్వింటాళ్ల పత్తి కొనుగోళ్లు జరగ్గా ప్రభుత్వానికి ఫీజు రూపంలో రూ 2 కోట్ల మేర ఆదాయం వచ్చింది. ఈ నేపథ్యంలోనే ప్రత్యేకంగా జూలూరుపాడులో శాశ్వత వ్యవసాయ మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలని రైతులతోపాటు రైతు సంఘాలు పాతికేళ్లుగా ఆందోళన చేస్తూ వస్తున్నాయి. ఫలితంగా ఐదేళ్ల క్రితం జూలూరుపాడు రెవెన్యూ పరిధిలోని 218 సర్వే నెంబరులో10ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. అయినా జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు మాత్రం కాగితాలకే పరిమితమైంది. జూలూరుపాడులో శాశ్వత వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు, రైతు ప్రతినిధుల డిమాండ్ పెరుగుతూ వచ్చింది.

### వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషితో.....

ఎట్టకేలకు గత ఎన్నికల్లో మండల ప్రజానీకానికి ఇచ్చిన హామీ మేరకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి, పట్టుదలతో ప్రభుత్వం ప్రత్యేకంగా జూలూరుపాడు శాశ్వత వ్యవసాయ మార్కెట్ యార్డును మంజూరు చేసింది. మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం 3.30 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయి. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ఈ సీజన్లోనే నూతన మార్కెట్లో యార్డులో పత్తి కొనుగోలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దీంతో అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇన్నేళ్లుగా రైతులు, హమాలీలు పడుతున్న ఆవేదన, ఆందోళన కూడా తొలగిపోయింది. చివరకు యార్డు నిర్మాణ పనుల ప్రారంభం కోసం అంతా ఎదురుచూస్తున్నారు.



## స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త:



స్వచ్ఛత అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, ప్రతి పౌరుడు నిరంతరం ఆచరించాల్సి న బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పరిశుభ్రతా కార్యక్రమాలు సమాజంలో నిత్యకృత్యంగా కొనసాగితేనే ఆరోగ్యవంతమైన, శుభ్రమైన, పచ్చదనంతో కూడిన వాతావరణం ఏర్పడుతుందని ఆయన పౌరులకు పిలుపునిచ్చారు. భారత ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్రత్యేక శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం ఆవరణలో గడ్డిని, పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రతను కాపాడే దిశగా అందరూ కలసికట్టుగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటి నుండి సమాజం వరకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి ఇంటి వద్దే చెత్తను వేరు వేరు డబ్బాలలో వేసి సక్రమంగా పారవేయాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయరాదు అని అన్నారు. మురుగు కాలువల్లో చెత్త పడితే నీటి ప్రవాహం ఆగిపోతుంది, దాంతో దోమల పెరుగుదల, పలు రకాల వ్యాధుల వ్యాప్తి జరుగుతుంది కాబట్టి ఈ విషయంపై ప్రతి పౌరుడూ జాగ్రత్తగా ఉండాలి అని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతేనని, సమాజం పరిశుభ్రంగా ఉండేలా అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులతో పాటు విద్యార్థులు, యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటే భవిష్యత్ తరాలకు పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన సమాజాన్ని అందించగలమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛతకు కట్టుబడి ప్రతిజ్ఞ చేసి, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ముందడుగు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఏడి మైన్స్ దినేష్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఏడి రమేష్, మెప్మా పీడీ రాజేష్, జిల్లా ఉద్యోగులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీగా ఎంపికైన హిమావర్షినిరెడ్డి

సత్తుపల్లి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణానికి చెందిన గోలి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె గోలి హిమా వర్షిని రెడ్డి గురువారం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో డి.ఎస్.పి పోస్ట్ కి ఎంపికైంది. ఈమె గత ఆరు నెలల క్రితం టిఎస్ పిఎస్ సి ప్రకటించిన ఫలితాల్లో పంచాయతీరాజ్ ఇంజనీర్ రావటంతోహైదరాబాదులో విధుల్లో చేరారు. టిఎస్ పిఎస్ సి గురువారం ప్రకటించిన ఫలితాల్లో గ్రూప్ వన్ డి.ఎస్.పి పోస్ట్ హేమ వర్షిణి రెడ్డికి దక్కింది. సత్తుపల్లి ఎల్ఐసి లో పనిచేస్తున్న గోలి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె హేమ వర్షిని రెడ్డి ఒకటి నుంచి 10వ తరగతి వరకు సత్తుపల్లి వాణి విద్యాలయంలో, ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్లో స్టేట్ టెన్త్ ర్యాంకు సాధించింది, బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ నీట్ ఆంధ్ర ప్రదేశ్, విద్యాభ్యాసం చేసి నేడు గ్రూప్ వన్ ఫలితాల్లో మంచి పోస్టు



సాధించినందుకు హేమ వర్షిణి రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సుంకవల్లికి సన్మానం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

నియోజకవర్గ ఆత్మ కమిటి 2చెర్మన్‌గా నూతనంగా నియామకం అయిన సుంకవల్లి వీరభద్రంను అశ్వారావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం సుంకవల్లిని లయన్స్‌క్లబ్ బాధ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అద్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, యూఎస్ ప్రకాష్‌రావు, కంచర్ల రమేష్, భూక్య ప్రసాద్, దూపుకుంట్ల దుర్గారావు, సుబ్రహ్మణ్యం, రవి, మహేశ్వరరావు, కోటగిరి మోహన్ రావు, కొఠారు చలపతిరావు, బ్రహ్మారావు, సంక ప్రసాద్,జూపల్లి రమణారావు, చంటిబాబు, ఇతర 2లెన్ సభ్యులు పాల్గొన్నారు.



## అధికర్మ సేవ కేంద్రాలు ఏర్పాటు

**బూర్గంపహాడ్ ,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని జిల్లా కలెక్టర్ జితేష్ వి పార్టీ ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆది కర్మయోగి అభియాన్ పథకం మొదటి దశలో మండలంలోని గిరిజన గ్రామాలు ఉప్పుసాక, కృష్ణ సాగర్, నకిరేపేట లో గురువారం ఆది కర్మ సేవా కేంద్రాలు మండల అభివృద్ధి అధికారి ,ఆది కర్మ యోగి మండల నోడల్ అధికారి జమలారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సేవ కేంద్రాలలో ముఖ్యంగా ఆదివాసి గిరిజనుల అభివృద్ధి సంక్షేమం ,అవగహన, లీడర్షిప్ క్వాల్టీస్ పెంపొందించడం అభివృద్ధిలో భాగస్వామ్యాలను చేస్తు ప్రజలకు చైతన్యపర్చడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా వాటి ద్వారా లబ్ధి పొందేల అవగాహన కల్పించారు. అలాగే గ్రామ సేవ కమిటీలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర



ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని యువత అభివృద్ధి లో ముందుండాలని కోరారు. రాబోయే 2030 నాటికి ఆదర్శ గ్రామాలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఎంటిఏస్ నాగరాజు, రాంబాబు, ఉప్పసాక సెక్రటరీ రమేష్, కృష్ణసాగర్ సెక్రటరీ నాగిరెడ్డి, నకరిపేట సెక్రటరీ రుక్మిణి, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని పినపాక పట్టినగర్ గ్రామం లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బీజేపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బానోత్ వెంకట్ ఆధ్వర్యంలో పండిట్ దీందయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి



ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామం లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొట్టె శ్రీను, భూక్య వినోద్, భూక్యా రాజు, బానోత్ నాగేష్, బానోత్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతపురం రోడ్ సమస్య పరిష్కరించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండలంలో తూరుబాక నుండి రామకృష్ణ పురం వరకు పాడైన రోడ్, లక్ష్మీ నగర్ నుండి అచ్యుతపురం రోడ్, కాశీనగరం రోడ్లులకు నిధులు కేటాయించి వెంటనే మరమ్మతులు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు, అదేవిధంగా దుమ్ముగూడెం గ్రామంలో డబల్ బెడ్ రూములు దగ్గర ఉన్న సిసి రోడ్డు డ్రైనేజ్ పూడిక పడి రోడ్డెక్కి ఇండ్ల పైకి వస్తున్న డ్రైనేజీని పరిశీలించి ఎలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో జెసిపి తో పూడిక తీయించడం జరుగుతుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి దుమ్ముగూడెం మండలంలో ఉన్న రోడ్ల సమస్య అదేవిధంగా తూరుబాకలో



డబల్ బెడ్ రూములు కట్టి ఖాళీగా ఉన్న ఇండ్లను అరులైన పేదలందరికీ పంచాలని లేదంటే మేమే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆరులైన పేదలకు పంచి పెడతామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి అధికారులకు గుర్తు చేశారు లేదంటే రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరిక తీశారు సిపిఎం నిర్వహిస్తున్న మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు అధ్యయనం చేస్తున్న సమయం లో దుమ్ముగూడెం గ్రామంలో ప్రజలు డ్రైనేజీ కాల్వ,జంగిల్ క్లియరెన్స్ కోరారు. అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవటం లేదు కనీసం మీరైనా సహకరించాలని కోరగా స్పందించి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం పార్టీ మండల కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ, మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీను బాబు, బొల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మడే రాజేష్, మాజీ వార్డ్ మెంబర్ సతీష్, తెల్లం ధర్మయ్య,పున్నెం శోభారాణి, వాగే ఖాదర్ బాబు, సోయం వీరాజ్ లు పాల్గొన్నారు.

## బెనారస్ పట్టు చీరతో అమ్మవారికి కాత్యాయని అలంకరణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం గ్రామంలోని గోదావరి నది తీరాన వేంచేసియున్న శ్రీ ఆత్మ రామ చంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో విద్యుత్ కాంతులతో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రులలో గురువారం 4 వ రోజు దుమ్ముగూడెం గ్రామస్థులు వాదం, కృష్ణార్జున రావు, వారి భర్య ఆది లక్ష్మీ వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన బెనారస్ పట్టు చీరతో అమ్మవారికి కాత్యాయని దేవి అలంకరణ చేసి వేద మంత్రాలతో, పూజలు నిర్వహించినారు, ఉదయం పూజ లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి అమ్మ వారి కృపకు పాత్రలైనారు, అలాగే రేపు ఉదయం 5 వ రోజు సందర్బం గా ఉదయం 10.00 గంటలకు కుంకుమ పూజ కార్యక్రమం, మరియు రేపు సాయంత్రం అలిగిన బతుకమ్మ



కారణంగా ఆలయ ప్రాంగణం లో వేయి దీపాలతో దీపారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని యూత్ కమిటీ కోరుతున్నారు, అలాగే ఆలయ ప్రాంగణం లో ప్రతి రోజు సాయంత్రం వేళలో బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవం గా మహిళలు బతుకమ్మ పాటలతో ఆడి పాడి , కోలాటం తో వివిధ రకాల పాటలతో బతుకమ్మ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు, మహిళలు, పిల్లలు, గ్రామ పెద్దలు పాల్గొంటున్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుల ఆస్తుల జప్తు

**- ఇ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు**

**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:**



నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుల ఆస్తుల జప్తు చేయబడతాయని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఇ బయ్యారం పోలీస్ స్టేషన్ లో బుధవారం అయన మాట్లాడుతూ ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ లో 2024 జూన్ 29న నమోదైన క్రైమ్ నెంబర్ 78/2024 కేసులో ముద్దాయిలు,వారి బంధువులకు సంబందించిన ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ లో భాగంగా వారి పేరు మీద ఉన్న ఒక ట్రాక్టర్,01 కారు,01 ఆటో,04 మోటార్ సైకిల్ ను,03 గృహలను గుర్తించి చెన్నై కాంపిటేటివ్ అథారిటీ వారికీ పంపగా ఇందులోంచి 01 ట్రాక్టర్,02 కారు,03ఆటో,04 మోటార్ సైకిల్ లపై ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకోవడం జరిగిందన్నారు.వీటి విలువ సుమారు 23 లక్షల రూపాయలన్నారు. కోర్టు ఉత్తర్వులతో ఇట్టి కేసులో ముద్దాయిలయిన నలుగురికి సంబంధించిన ఆస్తులను,వారి బంధువుల ఆస్తులను జప్తు చేయడం జరిగిందని సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు. నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేసి సంపాదించిన ముద్దాయిల ఆస్తులను,అట్టి డబ్బుతో వారి బంధువుల పేరు మీద కొనుగోలు చేసిన ఆస్తులను సైతం జప్తు చేయడం జరిగిందని అయన వెల్లడించారు. ఆస్తులు జప్తు చేయబడిన ముద్దాయిలు 1,జాటోత్ విజయ్, 2,జాటోత్ భాస్కర్. 3,జాటోత్ సురేష్ అలియాస్ కన్నా , 4,నునావత్ గణేష్ మహబూబాబాద్ జిల్లా వాసులుగా గుర్తించి గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన విరిని జైలుకు పంపడానికి,వారి ఆస్తులను జప్తు చేసే విధంగా కృషి చేసిన ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు,సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## గజలక్ష్మి అలంకారంలో శ్రీ లక్ష్మీ అమ్మవారి దర్శనం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



భద్రాచల దివ్య క్షేత్ర అనుబంధ ఆలయం అయిన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో మూడవ రోజు సందర్భంగా శ్రీ లక్ష్మీ అమ్మవారు గజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు లక్ష్మీ అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయానుసారంగా ఘనంగా నిర్వహించారు. ఇట్టి కుంకుమార్చన లో భక్తులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు ఇట్టి కార్యక్రమం ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శ్రీ కోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, వెంకటాచార్యులు, నరసింహాచార్యులు పాల్గొన్నారు.

## నేడు మెగా పేరెంట్ ఈచర్ మీటింగ్

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, దుమ్ముగూడెం శుక్రవారం నందు ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు ఆదేశాల మేరకు కళాశాలలో చదువుతున్న ప్రథమ మరియు ద్వితీయ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ తప్పనిసరిగా కళాశాలకు ఉదయం 10 గంటలకు విచ్చేసి తమ యొక్క పిల్లల వ్యక్తిగత విశ్లేషణను తెలుసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి కృష్ణవేణి కోరారు. అంతేకాకుండా తమ యొక్క సలహాలు సూచనలు కూడా తెలియజేస్తారని ఆశిస్తున్నామని, కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ తప్పనిసరిగా హాజరై ఈ సమావేశాన్ని విజయం విజయవంతం చేయగలరని కోరారు.